



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 341 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 15 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE :341 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 15 AUGUST 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




# జగన్ అడ్డాపై టీడీపీ జెండా

## 30 ఏళ్ల తర్వాత పులివెందులలో చరిత్ర

- పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాభవం
- టీడీపీ అభ్యర్థి లతారెడ్డికి 6,735 ఓట్లు
- వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డికి కేవలం 685 ఓట్లు





**ఒంటిమిట్టలో కూడా వైసీపీకి ఘోర పరాభవం... టీడీపీ ఘన విజయం**

వైసీపీ అభ్యర్థిపై టీడీపీ 6,267 ఓట్లతో ఘన విజయం

టీడీపీ అభ్యర్థి కృష్ణారెడ్డికి 12,780 ఓట్లు


వైసీపీ అభ్యర్థి సుబ్బారెడ్డికి 6,513 ఓట్లు

వివరాలు 2లో..

కడప జిల్లాలో జరిగిన రెండు జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది. ఇప్పటికే పులివెందులలో తిరుగులేని విజయం సాధించి చరిత్ర సృష్టించిన టీడీపీ... ఒంటిమిట్ట జడ్పీటీసీని కూడా కైవసం చేసుకుంది. ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డికి 12,780 ఓట్లు రాగా... వైసీపీ అభ్యర్థి సుబ్బారెడ్డికి 6,513 ఓట్లు వచ్చాయి. టీడీపీ అభ్యర్థి కృష్ణారెడ్డి వైసీపీ అభ్యర్థిపై 6,267 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. వైసీపీ అధినేత జగన్ గడ్డపై రెండు జడ్పీటీసీలను స్వీప్ చేయడంతో టీడీపీ శ్రేణులు ఆనందంలో మునిగిపోయాయి. పులివెందులలో వైసీపీకి డిపాజిట్ కూడా దక్కకపోవడం గమనార్హం.

# రాష్ట్ర ఆదాయం పెంచాలి.. పన్ను ఎగవేతకు ఏఐతో చెక్

- ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 8% ఆదాయ వృద్ధి లక్ష్యం
- కాంట్రాక్టర్లు రాష్ట్రంలోనే పెట్రోల్, డీజిల్ కొనేలా చర్యలు
- మద్యం ఆదాయం కన్నా ప్రజారోగ్యమే ప్రభుత్వానికి ముఖ్యం
- ఎర్రచందనం విక్రయాలతో రూ.1,500 కోట్ల ఆదాయంపై అంచనా
- భూముల విలువలు మార్కెట్‌కు అనుగుణంగానే ఉండాలని స్పష్టం



పెన్ పవర్ డెస్క్:గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవ త్సరంలో రాష్ట్ర ఆదాయంలో 8 శాతం వృద్ధి నమోదు కానుందనే అంచనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఆదాయా ర్జనలో మ రింత శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశిం చారు. కేంద్ర నిధులు, టాక్స్ డెవల్యూషన్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఏపీ టాక్స్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా పన్ను వసూళ్లను పర్యవేక్షించాలని, సేవల రంగం ద్వారా ఎక్కువ పన్ను ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని

వివరాలు 2లో..

గెలిచామని మీరు అనుకుంటున్నారు..

## ప్రజలు అనుకోవడం లేదు

- ఓటర్లను పోలింగ్ బూత్ లలోకి పోనివ్వలేదన్న అవినాశ్ రెడ్డి
- అసలైన ఓటర్లు ఓటు వేయలేదని వ్యాఖ్య
- వైసీపీ కార్యకర్తలు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదన్న అవినాశ్ రెడ్డి



పెన్ పవర్ డెస్క్:పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో వైసీపీ కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి మాట్లాడుతూ తీవ్ర విమర్శలు గుప్పించారు. నిజమైన ఓటర్లను అసలు పోలింగ్ బూత్ లలోకి పోనివ్వలేదని ఆయన అన్నారు. దీన్ని ఎవరైనా ఎలక్షన్ అంటారా? అని మండిపడ్డారు. ఎన్నికలలో గెలిచామని మీరు అనుకుంటున్నారే కానీ... ప్రజలు

వివరాలు 2లో..



## పులివెందులలో 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛ

- పులివెందుల, ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థుల గెలుపు
- 30 ఏళ్ల తర్వాత ప్రజలు స్వేచ్ఛగా ఓటేశారన్న లోకేశ్
- తిరోగమనాన్ని కాదని, పురోగతిని ఎంచుకున్నారన్న టీడీపీ నేత
- విజయం సాధించిన లతారెడ్డి, కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు
- భారీగా తరలివచ్చి మద్దతిచ్చిన ప్రజలకు ధన్యవాదాలు

పెన్ పవర్ డెస్క్:కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన జడ్పీ టీసీ ఉప ఎన్నికల ఫలితాలపై మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత పులివెందులలో తొలిసారిగా నిజమైన ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయని,

వివరాలు 2లో..

# అసలైన ప్రజా తీర్పు అంటే ఇదే!

- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం
- గెలుపొందిన లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్
- ఇదే అసలైన ప్రజా తీర్పు అని, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయని వ్యాఖ్య
- గతంలో దాడులు, బెదిరింపులతో నామినేషన్లు వేయనీయలేదని ఆరోపణ
- 30 ఏళ్ల తర్వాత పులివెందులలో స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం కలిగిందన్న పవన్
- ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు, పోలీసులకు ధన్యవాదాలు



పెన్ పవర్ డెస్క్:కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట మండలాల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించడంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది కచ్చితంగా ప్రజాస్వామ్య విజయమని, ఎన్నో ఏళ్ల తర్వాత ఈ ప్రాంత ప్రజలు తమకు నచ్చిన వారికి

వివరాలు 2లో..

# హైకోర్టులో వైసీపీకి షాక్.. రీపోలింగ్ పై ఎన్నికల కమిషన్ దే తుది నిర్ణయమన్న హైకోర్టు




- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు రీపోలింగ్ నిర్వహించాలంటూ వైసీపీ పిటిషన్
- పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు
- ఎలక్షన్ కమిషన్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు

వివరాలు 2లో..

జమ్ము కశ్మీర్ లో క్లౌడ్ బరస్ట్...

# 38 మంది మృతి



- జమ్మూకశ్మీర్ జలప్రళయంలో మరింత పెరిగిన మృతుల సంఖ్య... 38 మృతదేహాల వెలికితీత
- జమ్మూ కశ్మీర్ కిష్త్వార్ జిల్లాలో కుండపోత వర్షంతో భారీ వరద
- ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది సహా 38 మంది దుర్మరణం
- వంద మందికి పైగా గాయాలు, కొనసాగుతున్న సహాయక చర్యలు
- తాత్కాలికంగా నిలిచిపోయిన ప్రసిద్ధ మచైల్ మాతా యాత్ర
- సహాయక చర్యల్లో పాల్గొంటున్న సైన్యం, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు

వివరాలు 2లో..

# ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మకం

- 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి
- భారత రక్షణ చరిత్రలో ఆపరేషన్ సిందూర్ ఒక మైలురాయి
- సరిహద్దు ఆవల ఉగ్రవాద స్థావరాలను మన బలగాలు ధ్వంసం చేశాయి
- పహల్గామ్ దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషం
- మేం కయ్యానికి కాలుదువ్వం, కానీ ప్రతీకారానికి వెనుకాడం
- రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ సత్తాకు ఇది నిదర్శనం
- పర్యావరణ పరిరక్షణపై ప్రతిఒక్కరూ దృష్టి పెట్టాలని సూచన

వివరాలు 2లో..



# చాలా పార్టీల్లో చంద్రబాబుకు బ్రోకర్లు ఉన్నారు



- పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని చంద్రబాబు, లోకేశ్ చెరబట్టారన్న పేర్ని నాని
- కలెక్టర్ ఎదుటే టీడీపీ దొంగ ఓట్లు వేసిందని ఆరోపణ
- ఉప ఎన్నిక విజయంతో చంద్రబాబు సాధించింది ఏమిటని ప్రశ్న

పెన్ పవర్ డెస్క్:పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని తండ్రీకొడుకులు చంద్రబా బు, నారా లోకేశ్ చెరబట్టారని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ప్రజాస్వా మ్యాన్ని అపహాస్యం చేసిందని దుయ్యబట్టారు. పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని ఉప ఎన్నిక జరిపారని అన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్

వివరాలు 2లో..

# భారతదేశమే టార్గెట్...

**'రాకెట్ ఫోర్స్' ఏర్పాటు చేసిన పాకిస్థాన్**

- పాకిస్థాన్‌లో కొత్తగా రాకెట్ ఫోర్స్ ఏర్పాటుకు నిర్ణయం
- భారత్‌ను లక్ష్యంగా చేసుకునే ఈ దళాన్ని స్థాపిస్తున్నట్టు వెల్లడి
- అధికారికంగా ప్రకటించిన ప్రధాని షెహబాజ్ షరీఫ్
- సింధూ జలాల విషయంలో భారత్‌కు తీవ్ర హెచ్చరికలు
- పాక్ ఆర్మీ చీఫ్ నుంచి అణు యుద్ధ బెదిరింపు వ్యాఖ్యలు
- మోదీకి వ్యతిరేకంగా ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు



పెన్ పవర్ డెస్క్:భారత్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ సైనిక సామర్థ్యాన్ని మరింత పెంచుకునే దిశగా, ప్రత్యేకంగా 'రాకెట్ ఫోర్స్'ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. బుధవారం రాత్రి ఇస్లామాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ నిర్ణయం ఇరు దేశాల

వివరాలు 2లో..

# ఏపీలో రాగల 24 గంటల్లో పలు జిల్లాలకు 'ఫ్లాష్ ఫ్లడ్' ముప్పు



- బంగాళాఖాతంలో అల్పపీడనంతో కోస్తాంధ్రలో కుండపోత వర్షాలు
- కోస్తా, యానాంకు ఆకస్మిక వరద ముప్పు పొంచి ఉందని ఐఎండీ హెచ్చరిక
- ప్రకాశం బ్యారేజీకి 4 లక్షల క్యూసెక్కుల ప్రవాహం.. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ సూచన
- వివిధ పోర్టులలో ప్రమాద సూచికలు.. అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తం

వివరాలు 2లో..

# జగన్ అడ్డాపై టీడీపీ జెండా

రాయలసీమలోనే పులివెందుల అంటే వైఎస్ ఫ్యామిలీకి అడ్డా. 30 ఏళ్లుగా పులివెందుల నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలు అన్నీ ఏకగ్రీవం అయ్యాయి. అసెంబ్లీ నియోజకవర్గంలోనూ వైఎస్ఆర్ ఆ తర్వాత జగన్ పోటీ చేస్తూ.. నియోజకవర్గాన్ని తమ అడ్డాగా మార్చుకున్నారు. 2024 ఎన్నికల తర్వాత ఏపీలో మారిపోయింది సీన్. జగన్ పార్టీ వైసీపీ 11 స్థానాల్లోనే గెలవటంతో జగన్ హవా తగ్గిందనే చెప్పాలి. ఇదే సమయంలో జగన్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో.. పులివెందుల జడ్పీటీసీకి ఉప ఎన్నిక వచ్చింది. 30 ఏళ్లుగా ఏకగ్రీవంగా జరుగుతున్న ఎంపిక.. ఈసారి ఎన్నికలకు దారి తీసింది. టీడీపీ అభ్యర్థిగా బీటెక్ రవి భార్య లతారెడ్డి బరిలోకి దిగటంతో ఆసక్తిగా మారింది. అసెంబ్లీ ఎన్నిక స్థాయిలో హోరాహోరీగా ప్రచారం జరిగింది. ఎట్టకేలకు పులివెందుల జడ్పీటీసీని టీడీపీ కైవసం చేసుకున్నది. 30 ఏళ్ల తర్వాత పులివెందుల జడ్పీటీసీ టీడీపీ వశం అయ్యింది. ఏడాదిన్నర కూటమి.. టీడీపీ, జనసేన, బీజేపీ పాలనకు జనం ఇచ్చిన రిఫరెండం ఇది అంటున్నారు టీడీపీ నేతలు.

జగన్ అడ్డాగా ఉన్న పులివెందుల గడ్డపై టీడీపీ జెండా ఎగరటం అనేది టీడీపీ పార్టీలో జోష్ తీసుకొచ్చింది. జగన్ పై వ్యతిరేకతకు నిదర్శనం అని.. ప్రజాస్వామ్యం గెలిచింది అంటోంది టీడీపీ. 30 ఏళ్లుగా జగన్ అరాచకాలకు జనం ఇచ్చిన తీర్పు అంటున్నారు టీడీపీ నేతలు, కార్యకర్తలు.

టీడీపీ అభ్యర్థి లతారెడ్డి 6వేల 716 ఓట్లు సాధించి వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డిపై 6 వేల 33 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి కేవలం 683 ఓట్లకే పరిమితమయ్యి డిపాజిట్లు కూడా దక్కించుకోలేకపోయారు. టీడీపీ గెలుపు ద్వారా పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని తిరిగి తీసుకొచ్చామంటున్నారు టీడీపీ మంత్రులు. ఎమ్మెల్యేలు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని.. జగన్ ఇక పార్టీని మూసేసుకోవటమే బెటర్ అంటూ సూచనలు, సలహాలు ఇస్తున్నారు టీడీపీ నేతలు.

## ఎడిటర్ వ్యూ

### ఇన్సులినంటే భయమేల?

***సమస్య: మా అమ్మకు 72 ఏళ్లు. పదేళ్లుగా మధుమేహం ఉంది. ఇటీవల రక్త పరీక్ష చేస్తే గ్లూకోజు చాలా ఎక్కువగా ఉంది. హెచ్‌బీఏ1సీ 14 ఉన్నట్టు తేలింది. డాక్టర్ ఇన్సులిన్ తీసుకోవాలని సూచించారు. కానీ ఇంజెక్షన్ అంటే బాగా భయపడుతోంది. దీన్ని పోగొట్టేదెలా? ఒకవేళ ఇంజెక్షన్‌కు అంగీకరిస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?***

సలహా: ఎలాగోలా మీ అమ్మగారిని ఒప్పించటమే శ్రేయస్కరం. మాత్రలతో ఫలితం కనిపించకపోవటం వల్లనే డాక్టర్ ఇన్సులిన్ సూచించి ఉంటారు. గ్లూకోజు నియంత్రణకు ఇదే మంచి మార్గం. లేకపోతే గుండె, కళ్లు, కిడ్నీల వంటి కీలక అవయవాలు దెబ్బతినే ప్రమాదముంది. మధుమేహానికి వాడే గ్లిక్లోజైడ్, గ్లిప్టిన్, గ్లుటైడ్ల వంటి మందులు పరోక్షంగా రక్తంలో గ్లూకోజు తగ్గేలా చేస్తాయి. ప్రత్యక్షంగా తగ్గించేది ఇన్సులిన్ ఒక్కటే. మధుమేహ మందులన్నీ క్లోమగ్రంథి నుంచి ఇన్సులిన్ వేగంగా విడుదలయ్యేలా చేయటం లేదా ఇన్సులిన్‌కు కణాలు స్పందించే స్వభావాన్ని పెంచటం ద్వారా గ్లూకోజు తగ్గటానికి తోడ్పడతాయి. అదే నేరుగా ఇన్సులిన్ తీసుకుంటే ఎక్కువ ఫలితం కనిపిస్తుంది కదా. ఇది కణాల చుట్టూరా ఉండే ద్రవంలో కలిసి నేరుగా ప్రభావం చూపుతుంది. కాకపోతే దీన్ని ఇంజెక్షన్ రూపంలో తీసుకోవాల్సి రావటమే సమస్య. రోజుకు రెండు సార్లయినా తీసుకోవాల్సి ఉంటుంది. దీనికే చాలామంది భయపడుతుంటారు. సూది గుచ్చుకుంటే నొప్పి పుడుతుందని వెనకాడుతుంటారు. నిజానికి ఇన్సులిన్ ఇంజెక్షన్ సూది చిన్నగా, సన్నగా ఉంటుంది. ఇప్పుడు కొత్తరకం సూదులు చాలా వచ్చాయి. 28 నుంచి 32 నంబరు వరకూ ఉన్నాయి. నంబరు ఎంత పెరిగితే అంత సన్నవని చెప్పుకోవచ్చు. సూదుల మీద సిలికాన్ పూత ఉండటం వల్ల నునుపుగా, మెత్తగానూ ఉంటాయి. ఇవి 4 మి.మీ. నుంచి 12 మి.మీ. పొడవే ఉంటాయి. అందువల్ల ఎంత గట్టిగా గుచ్చినా కండరం, ఎముకకు తాకవు. చర్మం పైపొరకే పరిమితమవుతాయి. గుచ్చుకున్న సంగతీ పెద్దగా తెలియదు. చీమ కుట్టినట్టు అనిపించొచ్చు. కడుపు వద్ద అయితే అసలు సూది తీసుకున్నట్టయినా తెలియదు. మన భారతీయుల్లో తొడ, భుజం వద్ద కొవ్వు పదార్థం తక్కువ. స్పర్శజ్ఞానం ఎక్కువ. అందువల్ల సూదిని పొడిచినప్పుడు కండరం, నాడులు తగులుతాయి. కండరంలోకి ఇన్సులిన్ వెళ్తే కరిగిపోయి, తక్కువసేపే పనిచేస్తుంది. సూది నాడులకు తగిలితే గుచ్చుకున్నట్టు తెలుస్తుంది. అదే పొట్ట భాగంలోనైతే కొవ్వు ఎక్కువగా ఉంటుంది. స్పర్శను తెలియజేసే నాడుల చివర్లు అంతగా ఉండవు. కాబట్టి సూదిని గుచ్చినా పెద్దగా తెలియదు. పొట్ట మీద రెండు వేళ్లతో చర్మాన్ని పట్టి, నొక్కినప్పుడు మధ్య భాగం తాత్కాలికంగా మొద్దుబారుతుంది. అక్కడ స్పర్శ తెలియదు. సూది గుచ్చుకున్నట్టు అనిపించదు. మీ అమ్మగారిని డాక్టర్ దగ్గరికి తీసుకెళ్తే ఇంజెక్షన్ ఇచ్చి చూపుతారు. ఎలా తీసుకోవాలో నేర్పిస్తారు. కాబట్టి తానే తీసుకోవటానికి అంగీకరించొచ్చు.

నడుం చుట్టూ ఉండే చర్మం పొర, పిరుదులకూ ఇన్సులిన్ తీసుకోవచ్చు. కాకపోతే దీనికి ఇతరుల సాయం కావాలి. ఇంజెక్షన్ తీసుకోవటానికి కష్టపడే పెద్దవాళ్లకిది అనువు కూడా. సూదిని చూడరు కాబట్టి పెద్దగా తెలియదు.

సూదిని ఏటవాలుగా గుచ్చితే నొప్పి పుడుతుంది. కాబట్టి నిట్ట నిలువుగా (90 డిగ్రీల కోణంలో) గుచ్చాలి. ఒక సూదిని మూడు రోజుల వరకూ లేదా సిలికాన్ పూత గరుకుగా అయ్యేంతవరకూ వాడు కోవచ్చు. ఎవరి సూదిని వారే వాడుకుంటారు కాబట్టి దాన్ని స్పిరిట్‌తో గానీ వేడి నీటితో గానీ శుభ్రం చేయొద్దు. అలా చేస్తే సిలికాన్ పూత కరిగిపోతుంది. అలాగే వేలితో అంటుకోకూడదు, కింద పడేయ కూడదు. ఇంజెక్షన్ తీసుకున్నాక సూదిని దాని గొట్టంలో జాగ్రత్తగా పెట్టి, భద్రపరచుకోవాలి. ఇంజెక్షన్ తీసుకున్నాక రుద్దకూడదు. రుద్దితే ఇన్సులిన్ త్వరగా లోపలికి వెళ్తుంది. ఒకవేళ రక్తం చుక్క వస్తే దూదితో అద్దితే సరిపోతుంది.

ఎప్పుడూ ఒకటే చోట కాకుండా వేర్వేరు చోట్ల ఇంజెక్షన్ తీసుకోవాలి. ఒకటే చోట ఎక్కువసార్లు తీసుకుంటే అక్కడ కొవ్వు పదార్థం పెరిగి, కాయలా తయారవుతుంది.

## గెలిచామని మీరు అనుకుంటున్నారు.. ప్రజలు అనుకోవడం లేదు

- మొదటి పేజీ తరువాయి

అనుకోవడం లేదని చెప్పారు. ప్రజలు ఓటు వేస్తే కదా... మీరు గెలిచామని చెప్పుకోవడానికి అని అవినాశ్ అన్నారు. మీకు ఓటు వేసిన మీ దొంగ ఓటర్లు కూడా మీరు గెలిచారని అనుకోవడం లేదని ఎద్దేవా చేశారు. అసలైన ఓటర్లు ఓటు వేయలేదు కాబట్టి మీరు గెలిచారని వాళ్లు అసలే అనుకోరని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలతో వైసీపీ కార్యకర్తలు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని అవినాశ్ అన్నారు. వీరికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజు వస్తుందని చెప్పారు. అప్పుడు మనం వీళ్ల మాదిరి దొంగ ఓట్లతో కాకుండా... మనం ఎప్పుడూ చేసే విధంగా నిజమైన ఓటింగ్ తోనే వీళ్లకు గుణపాఠం చెబుదామని అన్నారు.

## భారతదేశమే టార్గెట్...

- మొదటి పేజీ తరువాయి

మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్త వాతావరణాన్ని మరింత తీవ్రతరం చేసేలా ఉంది.

అత్యాధునిక సాంకేతికతతో పనిచేసే ఈ దళానికి ప్రత్యేక కమాండ్ ఉంటుందని, యుద్ధ సమయాల్లో క్షిపణుల మోహరింపు, ప్రయోగాన్ని ఇది పర్యవేక్షిస్తుందని పాక్ సైనిక వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా భారత్‌ను దృష్టిలో ఉంచుకొనే ఈ దళాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఓ సైనికాధికారి ఒక ఆంగ్ల వార్తా సంస్థతో చెప్పడం గమనార్హం. గతంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' వంటి క్షిపణి దాడులను ఎదుర్కొనే వ్యూహంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రకటనకు కొద్ది గంటల ముందే, ప్రధాని షెహబాజ్ సింధూ నది జలాల విషయంలో భారత్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. సింధూ నది పాకిస్థాన్‌కు జీవనాధారమని, దాని నుంచి ఒక్క చుక్క నీటిని మళ్లించినా భారత్ మరచిపోలేని గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. కేవలం ప్రధాని మాత్రమే కాకుండా, పాక్ సైన్యాధిపతి అసీం మునీర్, పీపీపీ నేత బిలావల్ భుట్టో సైతం భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో మాట్లాడుతూ, భారత్‌ను ఒక మెర్సిడెస్ కారుతో, పాకిస్థాన్‌ను ఒక డంప్ ట్రక్కుతో పోల్చిన మునీర్... రెండూ ఢీకొంటే నష్టం ఎవరికి ఎక్కువని ప్రశ్నించారు. సింధూ నదిపై భారత్ డ్యామ్ నిర్మిస్తే క్షిపణులతో పేల్చేస్తామని, తాము మునిగితే ప్రపంచంలో సగాన్ని తమతో పాటే తీసుకెళతామంటూ పరోక్షంగా అణు హెచ్చరికలు చేశారు. మరోవైపు, భారత ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా పాకిస్థాన్ ప్రజలందరూ ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపునిచ్చారు. ఈ వరుస పరిణామాలు భారత్-పాక్ సంబంధాలపై ఆందోళన కలిగిస్తున్నాయి.

## ఏపీలో రాగల 24 గంటల్లో పలు జిల్లాలకు 'ఫ్లాష్ ఫ్లడ్' ముప్పు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరం అతలాకుతలమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలతో పలు జిల్లాల్లో జనజీవనం స్తంభించింది. ఈ నేపథ్యంలో, రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, యానాం ప్రాంతాలకు ఆకస్మిక వరదలు (ఫ్లాష్ ఫ్లడ్స్) సంభవించే ప్రమాదం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా తూర్పుగోదావరి, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలతో పాటు యానాంలో ఈ ముప్పు అధికంగా ఉందని స్పష్టం చేయడంతో అధికార యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టింది. వర్షాల కారణంగా కృష్ణా నదికి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం 4 లక్షల క్యూసెక్కులు దాటుతుండటంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. నదీ పరివాహక ప్రాంతాలు, లంక గ్రామాల్లో నివసించే ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. ఎవరూ వరద నీటిలో ఈతకు వెళ్లవద్దని, చేపల వేట కోసం నదిలోకి ప్రవేశించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. నాటు పడవలపై ప్రయాణాలు ప్రమాదకరమని హెచ్చరించారు. ముందుజాగ్రత్త చర్యగా కళింగపట్నం, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం పోర్టులలో ప్రమాద సూచికలను ఏర్పాటు చేశారు. ప్రస్తుత అల్పపీడనం శుక్రవారానికి మరింత బలపడి పశ్చిమ వాయవ్య దిశగా ఉత్తరాంధ్ర-ఒడిశా వైపు కదిలే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారి జగన్నాథ్ కుమార్ తెలిపారు. దీని ప్రభావంతో కోస్తాంధ్రలో మరో వారం రోజుల పాటు వర్షాలు కొనసాగవచ్చని ఆయన అంచనా వేశారు. గురువారం నాడు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి, విజయనగరం, నంద్యాల, పల్నాడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

## హైకోర్టులో వైసీపీకి షాక్.. రీపోలింగ్ పై ఎన్నికల కమిషన్ దే తుది నిర్ణయమన్న హైకోర్టు

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ఘోర ఓటమితో షాక్ లో ఉన్న వైసీపీకి... ఏపీ హైకోర్టులో మరో షాక్ తగిలింది. ఈ రెండు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో టీడీపీ అవకతవకలకు పాల్పడిందని... పులివెందుల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో, ఒంటిమిట్టలోని 30 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలని లేదా పోలింగ్ పై స్టే విధించాలని కోరుతూ వైసీపీ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు... ఈ విషయంలో తాము కలగజేసుకోలేమని తెలిపింది. రీపోలింగ్ పై ఎన్నికల కమిషన్ దే తుది నిర్ణయమని స్పష్టం చేసింది.

మరోవైపు, పిటిషన్ ను హైకోర్టు విచారించే సమయానికే పులివెందుల ఫలితాలు వెల్లడయ్యాయి. ఇంకోవైపు, పులివెందుల స్థానంలో రెండు చోట్ల రీపోలింగ్ నిర్వహించామని హైకోర్టుకు ఈసీ తరపు న్యాయవాదులు తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మకం

భారత రక్షణ చరిత్రలో 'ఆపరేషన్ సిందూర్' ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జాతినుద్దేశించి ఆమె ప్రసంగిస్తూ, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరిని స్పష్టం చేశారు. కశ్మీర్‌లోని పహల్గామ్ లో అమాయక యాత్రికులపై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సంవత్సరం దేశం ఉగ్రవాద భూతాన్ని ఎదుర్కోవలసి వచ్చిందని రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. "పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషం" అని ఆమె అన్నారు. అయితే, ఈ దాడికి భారత్ అత్యంత వేగంగా, నిర్ణయాత్మకంగా బదులిచ్చిందని తెలిపారు. "మన సాయుధ బలగాలు స్పష్టమైన వ్యూహంతో, సాంకేతిక సామర్థ్యంతో సరిహద్దు ఆవల ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాయి. ఉగ్రవాదంపై మానవాళి చేస్తున్న పోరాటంలో ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోతుంది" అని రాష్ట్రపతి వివరించారు. భారత్ తన పౌరుల రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ వెనుకాడబోదని ఆమె తేల్చిచెప్పారు. "మేము ఎప్పుడూ దురాక్రమణకు పాల్పడము, కానీ మా పౌరులను కాపాడుకోవడానికి, ప్రతీకారం తీర్చుకోవడానికి ఏమాత్రం సంకోచించము అనే విషయాన్ని ప్రపంచం గుర్తించింది" అని ముర్ము పేర్కొన్నారు. ఈ విషయాన్ని వివిధ దేశాలకు వివరించడంలో పార్లమెంటరీ ప్రతినిధి బృందాలు కీలక పాత్ర పోషించాయని, ఇది దేశ ఐక్యతకు నిదర్శనమని ప్రశంసించారు. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' సాధించిన పురోగతికి ఆపరేషన్ సిందూర్ ఒక పరీక్షలా నిలిచిందని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. "మన దేశీయ తయారీ రంగం కీలక స్థాయికి చేరుకుంది. భద్రతా అవసరాల్లో చాలా వరకు మనం స్వయం సమృద్ధి సాధించాం" అని ఆమె తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, డిజిటల్ చెల్లింపులు, పట్టణ మౌలిక వసతులు, వ్యవసాయ సంస్కరణల్లో దేశం సాధించిన ప్రగతిని అభినందించారు. అమృత్ వంటి పథకాలు, 4జీ కనెక్టివిటీ విస్తరణ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజల జీవితాలను మెరుగుపరిచాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, భూమి, నదులు, పర్వతాలు, జీవరాశులతో మన సంబంధాన్ని పునర్నిర్వచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రసంగం చివరలో సైనికులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవ్యవస్థ సభ్యులు, దౌత్యవేత్తలు, ప్రవాస భారతీయులకు ఆమె స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చాలా పార్టీల్లో చంద్రబాబుకు బ్రోకర్లు ఉన్నారు

- మొదటి పేజీ తరువాయి

ఎదుటే టీడీపీ కార్యకర్తలు దొంగ ఓట్లు వేశారని ఆరోపించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో వైసీపీ ఓటమి తర్వాత మీడియాతో మాట్లాడుతూ పేర్ని నాని ఈ వ్యాఖ్యలు చేశారు.

పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయని టీడీపీ నేతలే నమ్మడం లేదని పేర్ని నాని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన టీడీపీ కార్యకర్తలు పులివెందులలో ఓటు వేశారని చెప్పారు. పులివెందులలో టీడీపీ నేతల అరాచకాలను ప్రజలంతా చూశారని అన్నారు. ఒక ప్లాన్ ప్రకారమే ఎన్నికల సంఘం రీపోలింగ్ పెట్టిందని ఆరోపించారు. సీసీ ఫుటేజ్, వెబ్ క్యాస్టింగ్ ఇచ్చేందుకు ఎన్నికల సంఘానికి భయం ఎందుకని ప్రశ్నించారు. టీడీపీ నేతలు ఇచ్చిన వీడియోల్లోనే దొంగ ఓటర్లు బయటపడ్డారని తెలిపారు. పోలింగ్ బూత్ ల వద్ద మహిళలు కనిపించలేదని చెప్పారు.

ఈ జడ్పీటీసీ ఉప ఎన్నికల విజయంతో చంద్రబాబు సాధించింది ఏమిటని ప్రశ్నించారు. పులివెందులలో టీడీపీ నేతలే వైసీపీకి ఓటు వేశారని పేర్ని నాని తెలిపారు. రాబోయే రోజుల్లో టీడీపీకి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. చాలా పార్టీల్లో చంద్రబాబుకు బ్రోకర్లు ఉన్నారని తీవ్ర వ్యాఖ్యలుద

చేశారు. ఇతర పార్టీల్లో బ్రోకర్లను పెట్టుకుని పనిచేయడం చంద్రబాబు నైజమని విమర్శించారు. కూటమిలో బీజేపీ, జనసేనలు డమ్మీ పార్టీలని ఎద్దేవా చేశారు.

## జమ్ము కశ్మీర్ లో క్లౌడ్ బరస్ట్... 38 మంది మృతి

జమ్మూ కశ్మీర్‌లో గురువారం మధ్యాహ్నం క్లౌడ్ బరస్ట్ సంభవించింది. కిష్ట్వార్ జిల్లాలోని చషోటి గ్రామంలో కుండపోత వర్షం కారణంగా సంభవించిన ఆకస్మిక వరదల్లో మృతుల సంఖ్య మరింత పెరిగింది. ఇద్దరు కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) సిబ్బందితో సహా 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రకృతి విపత్తులో మరో 100 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. వరద ఉద్ధృతికి గ్రామంలోని పలు ఇళ్లు కొట్టుకుపోయాయి. చషోటి గ్రామం హిమాలయాల్లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మాతా చండీ ఆలయానికి చివరి రహదారి మార్గంగా ఉంది. అలాగే ప్రతి ఏడాది జరిగే మచైల్ మాతా యాత్రకు ప్రారంభ స్థానం. ఈ ఆకస్మిక వరదల కారణంగా యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇప్పటివరకు 38 మృతదేహాలను వెలికితీశామని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని కిష్ట్వార్ పోలీసు కంట్రోల్ రూమ్ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనపై సమాచారం అందిన వెంటనే సైన్యం, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్),ద

రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్) బృందాలు రంగంలోకి దిగాయి. సైన్యానికి చెందిన వైట్ నైట్ కార్ప్స్ దళాలు సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టాయి. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వైద్య బృందాలు, సహాయక సామగ్రితో ఘటనా స్థలానికి చేరుకుని సేవలు అందిస్తున్నాయి.

## అసలైన ప్రజా తీర్పు అంటే ఇదే!

- మొదటి పేజీ తరువాయి

ఓటు వేసుకోగలిగారని ఆయన అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. "జడ్పీటీసీ ఉప ఎన్నికల విజేతలకు అభినందనలు. పులివెందుల, ఒంటిమిట్టల్లో ప్రజాస్వామ్యయుత పోటీ ద్వారా అసలైన ప్రజా తీర్పు వెలువడింది. పులివెందుల, ఒంటిమిట్ట మండలాల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి బలపరిచిన టీడీపీ అభ్యర్థులు సాధించిన విజయం కచ్చితంగా ఆయా మండలాల ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది. ఆయా మండలాల్లో విజయం సాధించిన లతారెడ్డి, ముద్దుకృష్ణా రెడ్డిలకు హృదయపూర్వక అభినందనలు.

గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో... కనీసం నామినేషన్ కూడా వేయనీయలేదు. నామినేషన్ వేద్దామనుకొన్నవారిపై దాడులు చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. ఏకగ్రీవాలకు వెసులుబాటు ఉంది కానీ... ఏకపక్షంగా సాగినప్పుడు ప్రజాస్వామ్యబద్ధమైన తీర్పు రాకపోవచ్చు. పులివెందులలో పోటీ ఉండటం వల్లే... ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్ళి తమ తీర్పు వెల్లడించారు. ఇప్పటి వరకూ ఏకగ్రీవం పేరుతో ఎవరూ పోటీలో లేకుండా చేసుకొంటూ వచ్చారు. ఇప్పుడు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలలో పోటీకి ఆస్కారం కలిగింది. మూడు దశాబ్దాల తరవాత స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు నచ్చినవారికి ఓటు వేసుకోగలిగామని పులివెందుల ఓటర్లు చెప్పారు అంటే అక్కడ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో రాష్ట్రమంతా అర్థం చేసుకొంటోంది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో నియమావళి ప్రకారం నామినేషన్ల ప్రక్రియ సాగింది. అభ్యర్థులు ప్రచారాలు చేసుకొన్నారు. పోలింగ్ సాగింది. ఎన్నికల నిర్వహణ మూలంగా ప్రజా తీర్పు స్పష్టంగా వెలువడింది.

ఈ ప్రక్రియ ఇష్టం లేని పార్టీ ప్రతి దశలో కవ్వింపు చర్యలకు దిగింది. ఎన్నికలు సాగటం నచ్చక, అసహనంతో ప్రభుత్వంపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ అధికారులు, పోలీసులు సంయమనంతో వ్యవహరించారు. పోలింగ్ సందర్భంలో హింసకు తావు లేకుండా చర్యలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు అభినందనలు తెలియచేస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్ర ఆదాయం పెంచాలి.. పన్ను ఎగవేతకు ఏఐతో చెక్

- మొదటి పేజీ తరువాయి

స్పష్టం చేశారు. గురువారం నాడు ఆదాయార్జన శాఖలపై సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సొంత ఆదాయ వనరులు పెంచుకునేందుకు అన్ని మార్గాలపైన దృష్టి పెట్టాలని సూచించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలో చేపట్టే కాంట్రాక్టు పనులకు వినియోగించే వాహనాల పెట్రోలు, డీజిల్ ఉత్పత్తులను రాష్ట్రంలోనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని కాంట్రాక్టు సంస్థలు పొరుగు రాష్ట్రాల్లో పెట్రోలియం ఉత్పత్తులు కొనుగోలు చేయటం వల్ల రాష్ట్ర ఆదాయం కోల్పోతున్నామని, దీనిని అధిగమించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

**మద్య ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యం**

కూటమి ప్రభుత్వానికి ఎక్సైజ్ ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు, ఆర్థిక లావాదేవీలకు అనుగుణంగానే భూ రిజిస్ట్రేషన్ విలువలు ఉండాలని నిర్దేశించారు. క్రయ విక్రయాలును శాస్త్రీయంగా విశ్లేషించాలని... భూమి విలువలు పెంచుకుంటూ పోవటం సరికాదని అన్నారు. మార్కెట్ విలువలు, ప్రాపర్టీ డేటా కోసం డేటా అనలటిక్స్ వినియోగించాలని అన్నారు. పన్ను ఎగవేతలను గుర్తించడానికి, ప్రభుత్వ ఆదాయంలో లీకేజీలను అరికట్టేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు సమగ్ర ప్రణాళికలు చేయడంతో పాటు సాంకేతిక వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు.

**ఈవీలకు రాయితీల కొనసాగింపు**

భూమి వివరాలను జీఐఎస్ ద్వారా ల్యాండ్ మ్యాపింగ్ చేయాలని, ఈ-రిజిస్ట్రేషన్లు, బౌండరీలను జీఐఎస్ సహాయంతో మ్యాప్ చేయాలని సూచించారు. వాహనాల పన్ను చెల్లింపులు సక్రమంగా జరిగేలా ఆర్టీజీఎస్, సీసీ కెమెరాలను ఉపయోగించాలని సీఎం స్పష్టం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు ప్రస్తుతం ఇస్తున్న రాయితీని కొనసాగించాలని ఆదేశించారు. స్క్రాప్ వాహనాల పాలసీని కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు చేయాలని సీఎం సూచించారు. డ్రోన్, శాటిలైట్ టెక్నాలజీతో గనుల తవ్వకాలను గుర్తించి డేటా అనలటిక్స్ ద్వారా ఆదాయాన్ని పర్యవేక్షించాలని సీఎం స్పష్టం చేశారు.

**మున్సిపాలిటీల్లో ఆటో మ్యుటేషన్**

ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే వివరాలతో పాటు టెక్నాలజీ ఆధారంగా రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లలో ఆటో మ్యుటేషన్ జరగాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మున్సిపల్ రికార్డుల్లో తప్పులు సవరించి జియో ట్యాగింగ్ చేయాలని సీఎం సూచించారు. ఆధార్, మొబైల్, ఎలక్ట్రిసిటీ డేటాను కూడా అనుసంధానించి పన్ను వసూళ్ళ ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. స్వామిత్వ సర్వే ద్వారా గ్రామకంఠాల గుర్తింపు ప్రక్రియ 2026 ఫిబ్రవరికి పూర్తి అవుతుందని అధికారులు తెలిపారు. పంచాయతీల్లో నిర్వహించే ఖాతాలను ఆడిట్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అటవీశాఖ వద్ద ఉన్న ఎర్రచందనం నిల్వలతో రూ.1,500 కోట్ల మేర ఆదాయం వచ్చే అవకాశముందని... అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనం విక్రయాలపై దృష్టి పెట్టాలన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా ఆదాయం ఆర్జించే మార్గాలను కూడా చూడాలన్నారు.

## పులివెందులలో 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛ

- మొదటి పేజీ తరువాయి

ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియో గించుకున్నారని తెలిపారు. ఇది ఎంతో కష్టపడి సాధించిన విజయమని అభినందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు తిరోగమనాన్ని కాదని, పురోగతికి పట్టం కట్టారని లోకేశ్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థుల విజయం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన మారెడ్డి లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా నిలిచేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓట్లు వేసిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజల మద్దతుతోనే ఈ విజయం సాధ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు.

# జిల్లాలలో సాగునీటి నిర్వహణపై సీఎం వీడియో కాన్ఫరెన్స్






**తిరుపతి, పెన్ పవర్ ఆగస్టు 14 :** జిల్లాలో ట్యాంకుల సుందరీకరణలో భాగంగా 20 చెరువులను అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టాలని నీటి పారుదల శాఖ అధికారులకు సూచించిన జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్. గురువారం అమరావతి నుండి జిల్లాల్లో అమలవుతున్న సాగునీటి నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో తిరుపతి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, నీటిపారుదల శాఖ అధికారులు, నీటిపారుదల సంఘాల అధ్యక్షు, ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గౌ. ముఖ్యమంత్రి జిల్లాలో సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా నిర్వహించడంలో నీటి సంఘాల విధివిధానాలను వివరించారన్నారు. ముఖ్యంగా కాలువలు, వాగులు వంకలు నిర్వహణ మరియు చెరువుల పూడికతీత, చెరువుల అనుసంధానం గురించి నీటి సంఘాల బాధ్యతలను గుర్తు చేశారనీ అన్నారు. కరువు నివారణ చర్యలలో భాగంగా వరద కాలువలు, పంట కాలువలు, డ్రైనేజ్ కాలువల పూడిక తీసి నీటి ముంపును అరికట్టడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారన్నారు. మైక్రో ఇరిగేషన్ పద్ధతి ద్వారా నీటి సద్వినియోగాన్ని పొదుపుగా ఉపయోగించుకోవాలని నిర్దేశించారన్నారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు సర్వం సిద్ధం

**- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ**





**అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 14 :** రేపటి రోజున ఉదయం నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగలానిర్వహిస్తున్నామని, ఇందుకోసం జిల్లా ఉన్నతాధికారులపర్యవేక్షణలో సర్వం సిద్ధం చేసామని ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే 79వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడుతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవవేడుకలకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగిందన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర ఆర్థిక&ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ద్వారా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం, పరేడ్ కమాండ్‌చే రాష్ట్రీయ సెల్యూట్ సమర్పణ, పరేడ్ సందర్శన, మార్చ్ ఫాస్ట్, శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, తదితర అన్ని కార్యక్రమాలను సజావుగా నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. పెరేడ్ గ్రౌండ్ లో సిటింగ్ ఏర్పాట్లు, స్టాల్స్, శకటాల ఏర్పాట్లు చేయడం జరిగిందని, గ్యాలరీల వద్ద సిబ్బందిని నియమించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పెరేడ్ గ్రౌండ్‌లో పనులన్నీ పూర్తి చేయడం జరిగిందని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా దారి మళ్లించాలని తెలిపారు. వేడుకలు సభికులకు బాగా కనిపించేలా ఎల్ఈడీ స్క్రీన్ లను ఏర్పాటు పూర్తి చేయడం జరుగుతోందన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చే విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమానికి హాజరైన వారికి స్నాక్స్, తాగునీరు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, వేడుకలు విజయవంతం చేసేందుకు అధికారులు అంతా సమన్వయం పనిచేస్తున్నారని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ కేశవ నాయుడు, డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, రామ్మోహన్, మల్లికార్జున, డిఐపిఆర్ఓ బాల కొండయ్య, హౌసింగ్ పిడిశైలజ, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, తహసీల్దార్లు హరికుమార్, మోహన్ రావు, మహబూబ్ బాషా పాల్గొన్నారు.







# నీటి వనరుల సంరక్షణతోనే భూగర్భ జలాలు పెరుగుతాయి

## సాగునీటి సంఘాలు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్

అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 14: నీటి వనరులను పూర్తి స్థాయిలో సంరక్షించిన్నపుడే భూగర్భజలాలు పెరుగుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి సాగు నీటి సంఘాలు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి నిర్వహణ, చివరి భూములకు నీరందించడం, సమర్ధ నీటి వినియోగం వంటి అంశాలపై చర్చించారు. పాలకొల్లు నుంచి మంత్రి నిమ్మల రామానాయుడు ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."సమర్ధ నీటి నిర్వహణతో రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో నీటిని నిల్వ చేసుకోగలిగాం. రిజర్వాయర్లు, బ్యారేజీల్లో మొత్తంగా కలిపి 82.29 శాతం మేర నింపుకోగలిగాం. ఎగువన నుంచి వస్తున్న వరదతో పాటు.. రాష్ట్రంలో పడుతున్న వర్షపు నీటిని సమర్థంగా రిజర్వాయర్లకు మళ్లించడంలో ప్రభుత్వం సక్సెస్ అయింది. హంద్రీ-నీవా ద్వారా రాయలసీమలో ప్రాజెక్టులు నింపాం. ఇకపై వెలుగోడు, ఉత్తరాంధ్ర, గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులపై దృష్టి సారిస్తాం. నీటిని ఒడిసి పట్టి ప్రాజెక్టులను ఏ విధంగా నింపామో.. ఇదే విధంగా గ్రామాల్లోని చెరువులను కూడా నీటితో నింపుకోవాలి. సాగు నీటి కాల్వలను, పంట కాల్వలను పరిరక్షించుకోవాలి. చెరువులు, కాల్వలను పరిరక్షించే పనుల్లో సాగు నీటి సంఘాలు భాగస్వామ్యం కావాలి. రైతుల భాగస్వామ్యం కోసమే సాగునీటి సంఘాలు పెట్టాం. కృష్ణా, గోదావరి నదుల్లో పెద్ద ఎత్తున నీరు సముద్రంలోకి వెళ్తోంది. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నా.. వరదలు వస్తున్నా.. కొన్ని ప్రాంతాల్లో ఇంకా వర్షాభావ పరిస్థితులున్నాయి. రాష్ట్రంలో 17 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఈ పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి నీరు చేరేలా చూడాలి. ప్రతి ఎకరాకు నీరు అందించేలా నీటి నిర్వహణ చేసుకోవాలి. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిగా నింపుకోవాలి. రాష్ట్రంలో మొత్తంగా 38 వేల మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా భారీ ఎత్తున నీటిని నిల్వ చేసుకోవచ్చు. రైతుల కోసం, నీటి నిర్వహణ, పరిరక్షణ కోసం సాగునీటి సంఘాల వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీన్ని అదే స్ఫూర్తితో సాగునీటి సంఘాలు పని చేయాలి." అని చంద్రబాబు సూచించారు.

**నీటి నిర్వహణపై జిల్లాల వారీ రేటింగ్ ఇస్తాం :** "రాష్ట్రంలో చెరువులు, కాల్వలు, చెక్ డ్యాముల పరిస్థితిని సాగు నీటి సంఘాలు పరిశీలించాలి. సాగునీటి సంఘాలకు ఆయకట్టు ప్రాంతాలే కాకుండా.. క్యాచ్మెంట్ ఏరియా బాధ్యతలను అప్పగిస్తాం. నీటి వనరుల సంరక్షణ నిమిత్తం ఏమైనా చర్యలు తీసుకోవాల్సి వస్తే.. అధికారులతో సమన్వయం చేసుకోవాలి. వచ్చే 10-15 రోజుల్లోగా చెరువలకు, కాల్వలకు, చెక్ డ్యాములకు మరమ్మత్తులు చేయాల్సి వస్తే త్వరితగతిన పూర్తి చేయాలి. వర్ష కాలంలో పడే నీటిని చెరువుల్లో నింపాలి. కాల్వల్లో పూడిక తీయాలి, పంట కాల్వల నిర్వహణ సరిగా ఉండాలి, వరద నీటి పారుదలకు ఇబ్బంది లేకుండా కాల్వల నిర్వహణ చేపట్టాలి. చెరువులు, కాల్వలను ఏర్పాటు చేసుకోవడం ఎంత ముఖ్యమో.. నిర్వహరణ చేపట్టడమూ అంతే ముఖ్యం. గత ప్రభుత్వంలో కనీసం షట్టర్లు, గేట్ల నిర్వహణ కూడా సరిగా చేయలేదు. కాంట్రాక్టర్లు వాటిని సరి చేయడానికి ముందుకు రాలేదు. అలాంటి పరిస్థితి ఎప్పుడూ ఉండకూడదు. షట్టర్ల రిపేర్లు అనే మాటే ఉండకూడదు. అన్ని చెరువులు, లాకులు, కాల్వలు చెక్ చేసుకోవాలి. అవి సరిగా పని చేస్తున్నాయా లేదా అనేది కూడా చూడాలి. నీటి నిర్వహణపై జిల్లాల వారీగా రేటింగ్స్ ఇస్తాం. ఇరిగేషన్ శాఖలోని ఇంజనీరింగ్ వ్యవస్థను రీ-ఆర్గనైజ్ చేస్తాం." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**భూగర్భ జలాల పెంపుతో అద్భుతమైన ఫలితాలు :** "రాష్ట్రంలో 1000 టీఎంసీలు సర్ఫెస్ వాటర్ ఉండాలి... భూగర్భ జలాలు పెరగాలి. భూమిని జలాశయంగా మార్చుకోవాలి. భూగర్భ జలాలు లేకుంటే.. వేయి అడుగుల లోతు నుంచి నీటిని తోడుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. దీని వల్ల తాగడానికి ఉపయోగపడని ఫ్లోరైడ్ నీరు వచ్చే ప్రమాదం ఉంది. అలాగే నీటిని తోడేందుకు ఎక్కువ విద్యుత్ వినియోగం కూడా అవుతుంది. సాగునీటి సంఘాలు భూగర్భ జలాలను పెంచే బాధ్యతనూ తీసుకోవాలి. రాష్ట్రంలో మొత్తంగా 40 లక్షల ఎకరాల బోర్ వెల్స్ మీద ఆధారపడ్డాయి. రాష్ట్రంలోని 19 లక్షల బోర్లు ఉంటే.. వాటి కోసం రూ. 8250 కోట్లు విద్యుత్ ఖర్చు పెట్టాల్సి వస్తుంది. భూగర్భజలాలను సమర్థవంతంగా వినియోగించుకుంటే ఇందులో 50 శాతం ఖర్చును తగ్గించుకోవచ్చు. వర్షాకాలంలో ముందు భూగర్భ జలాలు మూడు మీటర్ల లోతున అందుబాటులో ఉండాలి. వర్షాకాలం తర్వాత ఎనిమిది మీటర్లకు తగ్గకుండా చూడాలి. ఈ విధంగా నీటిని సమర్థవంతంగా నిర్వహించుకుంటే కరవు నివారణ అనేదే ఉండదు. సాగు నీటి సంఘాలు అంటే నీటిని తీసుకోవడమే కాదు.. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు వంటి అంశాల పైనా సాగునీటి సంఘాలు బాధ్యత తీసుకోవాలి. నదీ తీర ప్రాంతంలో ఉన్న కొన్ని జిల్లాల్లో భూగర్భ జలాలపై దృష్టి పెట్టడం లేదు. తూర్పు గోదావరి, ఏలూరు, ప్రకాశం వంటి జిల్లాల్లో భూగర్భ జలాలు మరింత పెరగాలి. రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్సులో జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని యన్ ఐ సి వీడియో కాన్ఫరెన్స్ నుంచి జలవనరుల శాఖ, సి ఈ,ఎస్ ఈ,డి ఆర్ ఓ.మాలోల తోకలసి నీటి నిర్వహణ, భూగర్భ జలాల పెంపు, నీటి సంరక్షణ, తదితర అంశాలపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, సాగునీటి సంఘాల, ప్రాజెక్ట్ సంఘాల ప్రతినిధులు, జలవనరుల శాఖ అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో జిల్లాలో నీటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు గురించి ముఖ్యమంత్రి కి ఇంచార్జి జిల్లా కలెక్టర్ జిల్లాలో భూగర్భ జలాల స్థాయి పెంచేందుకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్నా చర్యల గురించి వివరించారు. అదేవిధంగా నీటి సంరక్షణ చర్యలలో భాగంగా ఫామ్ పాండ్స్ నిర్మిస్తున్నామని, చెరువులు, పూర్థిస్థాయిలో నీరు నిల్వలకు తీసుకుంటున్న చర్యల పై ముఖ్యమంత్రి కి వివరించారు. అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని యన్ ఐ సి వీడియో కాన్ఫరెన్స్ నుంచి జలవనరుల శాఖ అధికారులు, జిల్లాలోని సాగునీటి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్‌హెచ్-716 హైవే పనులను

# పరిశీలించిన కలెక్టర్ సుమిత్ కుమార్





**చిత్తూరు, పెన్ పవర్ ఆగస్టు 14 :** నాణ్యమైన పనులు చేపట్టండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం నగిరి మండలంలోని చెన్నై, తిరుత్తని మరియు రేణిగుంట నేషనల్ హైవే 716 పనులను నగిరి తడుకు, నేతం కండ్రిగ, వికె ఆర్ పురం వద్ద టోల్ గేట్ వద్ద టోల్ ప్లాజా పనులను, కీళ్ళ పట్టు గుడి వద్ద జరుగుతున్న నేషనల్ హైవే పనులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని కూడలలో ప్రమాదక హెచ్చరికలు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. తడుకు, నేతం కండ్రిగ, వికెఆర్ పురం వద్ద టోల్ గేట్ వద్ద టోల్ ప్లాజా పనులను, కీళ్ళ పట్టు గుడి వద్ద జరుగుతున్న నేషనల్ హైవే పనుల రోడ్డు మ్యాప్‌ను చూసి అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. అనంతరం ఫ్లైఓవర్ బ్రిడ్జ్ పనులను పరిశీలించారు. పనుల నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించడంతో పాటు, ప్రాజెక్టును నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్య జంక్షన్స్ లో రేడియం స్టిక్కర్స్, లైటింగ్, జీబ్రా క్రాసింగ్ లైన్స్, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత కన్స్ట్రక్షన్ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నగిరి ఆర్‌డిఓ, ఎంఆర్‌ఓ, ఎన్‌హెచ్ఎఐ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి అధికారులు కృషి చేసి మంచి ఫలితాలు సాధించాలి

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ చీఫ్ సెక్రటరీ, ఇన్చార్జ్ జోనల్ ఆఫీసర్ ఎం.టి కృష్ణ బాబు**

**- జిల్లాభివృద్ధికి కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**




**తిరుపతి, పెన్ పవర్ ఆగస్టు 14 :** జిల్లా అధికారులు తిరుపతి జిల్లా అబివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పురోగతి సాధించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు ఇన్చార్జ్ జోనల్ ఆఫీసర్ ఎం.టి కృష్ణ బాబు తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా సమగ్ర అభివృద్ధికి సంబంధించిన వివిధ శాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ పథకాల అమలుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇంచార్జ్ అధికారి ఎం టి కృష్ణ బాబు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, డిఆర్ఓ నరసింహులుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ.. విన్నూత్న ఆలోచన దిశగా జిల్లా అధికారులు తిరుపతి జిల్లా అబివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పురోగతి సాధించాలని తరువాయి 5లో..

# నీటి నిర్వహణకు పటిష్టమైన చర్యలు

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు, పెన్ పవర్ ఆగస్టు 14 :** జిలాల్లో నీటి నిర్వహణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి తెలియజేసారు. నీటి నిర్వహణ, భూగర్భ జలాల పెంపు, నీటి సంరక్షణ, తదితర అంశాలపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, సాగునీటి సంఘాల, ప్రాజెక్ట్ సంఘాల ప్రతినిధులు, జలవనరుల శాఖ అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ నీటి నిర్వహణలో మన రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నదని, నీటి సంరక్షణలో ఉత్తమమైన మొదటి 10 జిల్లాలలో ఆంధ్రప్రదేశ లోని 6 జిల్లాలు ఉన్నాయని, ఇది నీటి సంరక్షణకు మనం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, మన రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఇదే స్ఫూర్తితో దేశంలో రాష్ట్రంలో కరువు సమస్యలు తలెత్తకుండా సమర్ధవంతమైన నీటి నిర్వహణ చేపట్టాల్సిన బాధ్యత సాగునీటి సంఘాల ప్రతినిధులు, జిల్లా యంత్రాంగాల దేనని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో సాగు, త్రాగు, పారిశ్రామిక అవసరాలకు ఎటువంటి నీటి కొరత లేకుండా తగువిధంగా .చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జల్ సంచాయత్ ... జన్ బాగీధారి కార్యక్రమం కింద నీటి సంరక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాలువలు, చెరువులలో పూడికతీత, బలహీనంగా ఉన్న కాలువల, చెరువుల



గట్లను పటిష్ఠపరచడం, అన్ని చెరువులు, రిజర్వాయర్లలో పూర్తి స్థాయిలో నీటి నిల్వాలు చేయడం, తదితర చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో నీటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు గురించి ముఖ్యమంత్రి కి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలియజేస్తూ జిల్లాలో భూగర్భ జలాల స్థాయికి పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా నీటి సంరక్షణ చర్యలలో భాగంగా ఫామ్ పాండ్స్ నిర్మిస్తున్నామని, చెరువులు, రిజర్వాయర్లలో పూర్థిస్థాయిలో నీరు నిల్వలకు చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రికి వివరించారు.

# ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పని చేయండి

**- ఎమ్మెల్యే దగ్గుపాటితో నలుగురు ఛైర్మన్ల మర్యాద పూర్వక భేటి**



**అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 14 :** ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పని చేయాలని పలు కార్పొరేషన్ల నూతన ఛైర్మన్లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ప్రభుత్వం మూడు రోజుల క్రితం పలు కార్పొరేషన్లకు నూతన ఛైర్మన్లను ప్రకటించగా.. ఇందులో అనంతపురం జిల్లాకు చెందిన నలుగురికి ఛైర్మన్లుగా అవకాశం వచ్చింది. ఛైర్మన్ లుగా ఎంపికైన మాంసాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు, వీరశైవ లింగాయత, లింగ బలిజ కార్పొరేషన్ ఛైర్మన్ తుల్జాపూర్ స్వప్న, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ఛైర్మన్ గడిపూటి నారాయణ స్వామి, ఆరె కటిక ఫెడరేషన్ ఛైర్మెన్ హరికృష్ణలు ఎమ్మెల్యే దగ్గుపాటితో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఛైర్మన్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వారంతా ఎమ్మెల్యేను వారు ఘనంగా సత్కరించారు. తమకు పదవులు వచ్చేలా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతర ఛైర్మన్లను ఎమ్మెల్యే దగ్గుపాటి సన్మానం చేశారు. ఎంతో మంది పోటీ ఉన్నా ప్రభుత్వం మీపై నమ్మకంతో ఈ పదవులు ఇచ్చిందని.. మీరు కూడా కష్టపడి పని చేసి ప్రభుత్వానికి మంచి తీసుకుని రావాలని ఎమ్మెల్యే సూచించారు. మీకు కేటాయించిన కులాలకు, విభాగాలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.



## పరేడ్ గ్రౌండ్‌లో జెండాను ఆవిష్కరించనున్న జిల్లా మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి





**నంద్యాల, పెన్ పవర్ ఆగస్టు 14 :** ఈ నెల 15న శుక్రవారం ఉదయం నంద్యాల జిల్లా కేంద్రంలోని పి.ఎస్.సి & కె.వి.ఎస్.సి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నంద్యాల జిల్లా కేంద్రం పి.ఎస్.సి & కె.వి.ఎస్.సి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ వేడుకలకు గౌ.రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖామాత్యులు మరియు జిల్లామంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరిస్తారు.

**స్వాతంత్ర దినోత్సవ వేడుకల వివరాలు :**

ఉదయం 8:55 గంటలకు నంద్యాల జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆగమనము.

08:57 - కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ ఆగమనం.

09.05 - ముఖ్య అతిథి గౌ.రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖామాత్యులు మరియు జిల్లామంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి గారి ఆగమనము మరియు జాతీయ పతాకావిష్కరణ.

09:10 - సాయుధ దళ పరిశీలన

09:20 - గౌ. మంత్రివర్యుల సందేశం.

09:40 - సాయుధ దళాల కవాతు.

09:55 - స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పురప్రజలు ఆహ్వానితులను కలిసి అభినందనలు తెలియజేయుట.

10:00 - వివిధ ప్రభుత్వ శకటముల ప్రదర్శన.

10:30 - బాల బాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు.

11:15 - అవార్డులు మరియు ప్రశంసా పత్రాల ప్రదానం.

11:55 - ముఖ్య అతిధి వివిధ శాఖల స్టాళ్లు సందర్శన, ఆస్తుల పంపిణీ.

12:00 గంటలకు జాతీయ గీతంతో కార్యక్రమం ముగింపు.

ఈ వేడుకలలో జిల్లా నందలి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యార్థులు, పాత్రికేయులు, ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని గడువులోగా సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలి

### - జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి

**చిత్తూరు, పెన్ పవర్ ఆగస్టు 14 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, అధికారులు,మునిసిపల్ కమీషనర్లు,తాహసిల్దార్లు,మండల తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు పరిష్కారంపై జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి , డిఆర్ఓ మోహన్ కుమార్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ నరేంద్ర పాడెల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం కొరకు పీజీఆర్ఎస్ కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్త స్థాయిలో పరిష్కార%శీ% చూపాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఎ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ కు వచ్చిన అర్జీలకు పరిష్కారంచూపకుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సంబంధిత శాఖాధికారులను జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. జి ఆర్ ఎ స్వయంగా ఎండార్స్మెంట్ చేసి ఇవ్వాలి. ప్రభుత్వం ఏర్పాటు నుండి 15.6.24 నుండి 13.8.25 తేదీ వరకు 60053 వినతల స్వీకరించడం జరిగిందని తెలిపారు. కోర్టు కేసులకు వెంటనే కౌంటర్ ఫైల్ దాఖలు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు, రెవెన్యూ, రీ సర్వే, పోలీసు శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అధిక సంఖ్యలోవినతలు అందజేశారని ఆమె తెలిపారు. మండలాల ప్రత్యేకఅధికారులు, క్షేత్రస్థాయిలోపర్యటించి, మండలాల్లో అంగన్వాడికేంద్రాలు,ప్రభుత్వాసుపత్రులు, తనిఖీలు చేసి సమస్యలను గుర్తించాలని తెలిపారు, అలాగే వివిధ అభివృద్ధి పనులు ఎలా ఉన్నాయో పరిశీలించినివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పై సమస్యలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిఆర్ఏ తెలుగులో ఎండార్స్మెంట్చేసిఫిర్యాదుదారుడుకి అందజేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామాలలో వివిధ పిటిషన్‌లో వచ్చినఅర్జీదారులకు సంతృప్తికరమైన సేవలను అందించాలని ఆదేశించారు.



79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం త్రివర్ణ విద్యుత్ వెలుగుల కాంతులతో స్వతంత్ర స్ఫూర్తితో శోభాయమానంగా మలచిన జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం.

# చేనేత వృత్తిదారుల సమస్యలపై.... మంత్రి సత్యకుమార్ యాదవ్ తక్షణ స్పందన...









**ధర్మవరం, పెన్ పవర్ ఆగస్టు 14 :** ధర్మవరం పట్టణంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న ఏకధాటి వర్షాల కారణంగా చేనేత వృత్తిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపు నీరు మగ్గం గుంతల్లోకి చేరడంతో, చీరల తయారీకి వినియోగించే వార్పు, సప్పూరి, జరీ వంటి ముడి సరుకులు పూర్తిగా దెబ్బతిని పెద్ద నష్టం వాటిల్లింది. ఈ పరిణామాన్ని గమనించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తక్షణమే స్పందించారు. నష్టపోయిన చేనేత కార్మికులను గుర్తించి, వారిపై సమగ్ర సమాచారం సేకరించి అందించాలని ఆయన ధర్మవరం మున్సిపల్ కమిషనర్, ధర్మవరం ఆర్డీవో, ఎమ్మార్వో, హ్యాండ్లూమ్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు అధికారులు ధర్మవరం పట్టణంలోని దుర్గా నగర్, ఇందిరమ్మ కాలనీ, ఎల్-3 కాలనీలలో పర్యటించి మగ్గం గుంతల పరిస్థితిని, నష్టపోయిన చేనేత వృత్తిదారుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. చేనేత వృత్తి ధర్మవరంలో వేలాది కుటుంబాల జీవనాధారమని గుర్తుచేసిన మంత్రి, ఈ వర్షాల వల్ల నష్టపోయిన చేనేత వృత్తిదారులను రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. నష్టపోయిన వారందరికీ ఆర్థిక సహాయం, సబ్సిడీల రూపంలో తక్షణ సాయం అందించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి చేనేత వృత్తిదారుల కష్టాలను సానుభూతితో అర్థం చేసుకొని, వారిని రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.


## కడప-ఎర్రగుంట్ల మండలం కలమల్ల బ్రిడ్జి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం





**కడప పెన్ పవర్ ఆగస్టు 14 :** ఉదయం 9:30 గంటల సమయంలో ఎర్రగుంట్ల మండలం కలమల్ల బ్రిడ్జి వద్ద రక్తం గడ్డ కట్టించేలా ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీబీకి అతి దగ్గరలోని కొషనపల్లి గ్రామానికి చెందిన సుభాషిని, గాయత్రి అనే ఇద్దరు దుర్మరణం పాలవ్వగా, వెంకటేష్ అనే యువకుడు తీవ్రంగా గాయపడి చెయ్యి, కాలు తెగిపోవడంతో ప్రాణాపాయ స్థితిలో కేకలు వేస్తూ తడబడుతున్నా ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు ఎవ్వరూ అక్కడికే రాలేదు. మృతదేహాలు రోడ్డుపై శవాలుగా ఎర్ర రక్తపు మడుగులో కొట్టుకుపోతూ ఉండగా, బతిమిలాడుతున్న కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు ఆ ప్రాంతం మొత్తం మార్మోగించాయి. కానీ ఒక్క పోలీసు గాని, ఒక్క ప్రభుత్వ ప్రతినిధి గాని కనిపించలేదు. ఎక్స్గ్రేషియా ప్రకటన గాని, వైద్య సహాయం గాని, కాపాడే ప్రయత్నం గాని ఏమీ లేకపోవడంతో ప్రజలు ఆగ్రహావేశంతో రోడ్డుపైకి వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. “మా బతికిన వాళ్లకు వైద్యం లేదు, చనిపోయిన వాళ్లకు న్యాయం లేదు-ఇంత క్రూరమైన నిర్లక్ష్యం ఎందుకు?” అంటూ కుటుంబ సభ్యులు రోడ్డుపై ధర్నాకు దిగారు. బాధితుల ఆర్తనాదాలు విని ఎవరికైనా మానవత్వం మిగిలి ఉంటే వెంటనే ప్రభుత్వమే ముందుకు వచ్చి ఎక్స్గ్రేషియా ప్రకటించి, గాయపడిన వెంకటేష్‌కు అత్యవసర వైద్య సహాయం కల్పించాలి అని ప్రజలు గట్టిగా హెచ్చరిస్తున్నారు.

## పూజ్య లాలాజీ మహారాజ్ మహా సమాధి పొందిన దినం (ఆగస్టు 14, 1931)




**కడప పెన్ పవర్ ఆగస్టు 14 :** అంతిమ దశలో వారికి అతిసార వ్యాధి సోకడం వలన తనకు తానుగా నడవలేనంతగా నీరసించి పోయారు. భౌతిక కాయాన్ని విడిచి వెళ్లే ఆ చివరి రోజున( ఆగస్టు 14, 1931) ఎవరి సహాయము లేకుం డానే స్వయంగా వారంతట వారే పూజాగదిలోనికి నడిచి వచ్చి పక్కపై కన్నులు మూసి పడుకున్నారు. మూసిన ఆ కన్నులు ఇక తెరవ లేదు. అర్ధరాత్రి ఒంటిగంట వేళ, ఆ నిశీధి సమయంలో ఆ జ్యోతి, బాధ లతో ఆక్రోశించే మానవాళి హృదయాలలో వెలుగు నింపిన ఆ దివ్య జ్యోతి అనితరసాధ్యమైన తన ప్రేమాంబుధిలో ముంచి పుడమి తల్లి ముఖ వర్చస్సునే మార్చగలిగిన ఆపరంజ్యోతి సంకల్ప పూర్వకంగా తన అవతారాన్ని ముగించుకొని అంతర్ధానమైంది. భక్తి, సహనము, మితత్వము మూర్తీభవించిన మహా మనిషి లాలాజీగారు. ప్రాణాహుతి ద్వారా యోగశిక్షణకు నాంది పలికే ఒక నూతన శకం వారితోనే ఉదయించింది. కేవలం ఒక్క చూపుతోనే ఎదుటి వ్యక్తిని పరిపూర్ణునిగా మార్చి వేయగల మహోన్నత శక్తి సంపన్నులు లాలాజీ గారే. సామాన్య గృహస్థ జీవితాన్ని గడుపుతూ మానవుడు ఈ జన్మలోనే కాదు, కాదు ఈ జన్మలోని స్వల్ప కాలంలోనే పరిపూర్ణుడు కాగల అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మహనీయుడు లాలాజీ గారు. సేకరణ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి అభ్యాసి శ్రీరామచంద్ర మిషన్ కడప.

## ఎద్దుల బండిని బైక్ ఢీకొని వ్యక్తి మృతి




**కడప పెన్ పవర్ ఆగస్టు 14 :** కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని నరసనపల్లి గ్రామానికి చెందిన దేవరకొండ నరసయ్య యాదవ్ 42 సంవత్సరాలు ఎద్దుల బండిని బైక్ ఢీకొని మృతి చెందాడు అదే గ్రామానికి చెందిన సోమిరెడ్డిపల్లి నరసయ్య వ్యవసాయ పని నిమిత్తం ఎద్దుల బండితో తోట దగ్గరికి వెళుతున్న సమయంలో దేవరకొండ నరసయ్య యాదవ్ బైకుతో వెనక నుండి ఫాస్ట్‌గా వచ్చి ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. వెంటనే కుప్పకూలిపోవడంతో అక్కడున్న వారు 108కు ద్వారా పొద్దుటూరుకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు సమాచారం పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది.

# మహాకవి కాళిదాసు....

### సేకరణ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి...



**కడప పెన్ పవర్ ఆగస్టు 14 :** మహాకవి కాళిదాసు ఒకనాడు మండు వేసవిలో మిట్ట మధ్యాహ్నం ఒక కుగ్రామానికి చేరుకున్నాడు. దాహం వేయడంతో కాళి దాసు ఓ గుడిసె దగ్గరకు వెళ్ళి”దాహంగా ఉంది,నీళ్లు ఇవ్వండి”అని అడుగు తాడు... గుడిస లోపల నుండి ఓ ముసలావిడ బయటకు వచ్చి ‘మీరెవరు?ఎక్కడనుండి వస్తున్నారు?’ అంటుంది.... కాళిదాసు”నేను ఎవరో తెలియకపోవడం ఏంటి?నేను ఓ పెద్ద పండితుడను.ఎవరిని అడిగినా చెబుతారు”అని అంటాడు.... ఆ మాటలు విన్న ముసలావిడ నవ్వి..’మీరు అసత్యమాడుతు న్నారు. మీరంత గొప్పవారైతే ప్రపంచంలో ఇద్దరు బలవంతులెవరో చెప్పండి’అంటుంది.... కాళిదాసు కాసేపు ఆలోచించి”నాకు తెలియదు.గొంతు ఎండి పోతుంది,ముందు నీళ్లు ఇవ్వండి”అని బతిమాలుకుంటాడు... “ఆ ఇద్దరు బలవంతులు ఆకలి, దాహం.ఇప్పుడు చెప్పండి మీరు ఎవరు?”అని మళ్ళీ అడుగుతుంది ముసలావిడ.... ఈసారి ‘నేను బాటసారి’ని అంటాడు కాళిదాసు.... అయితే ఈ లోకంలో అలసిపోకుండా సంచరించే ఇద్దరు బాటసారులు ఎవరూ అంటూ ప్రశ్నిస్తుంది ముసలావిడ.... తెల్ల ముఖం పెట్టి మాతా!”నీళ్ళు ఇవ్వండి.లేకుంటే దాహంతో చనిపోయేలా ఉన్నాను” అంటూ ప్రాదేయపడతాడు కాళీదాసు.... వాళ్ళు సూర్యచంద్రులు’అని తెలిపి”మరి మీరెవరో సెలవివ్వండి. నీళ్లిస్తాను” అంటుంది ముసలావిడ.... కాళిదాసు దీనంగా”నేను అతిథిని”అని బదులిస్తాడు.... “మీరు మళ్ళీ అసత్యం చెబుతున్నారు.ఈ సృష్టిలో అతిథులు ఇద్దరే.ఒకటి ధనం, రెండోది యవ్వనం. అవి ఎప్పుడు వస్తాయో పోతాయో ఎవరికీ తెలియదు”అంటుంది ముసలావిడ.... కాళిదాసు”నా సహన పరీక్ష తరువాత చేద్దురు.ముందు నీళ్లు ఇవ్వండి”అని వేడుకుంటాడు.... “ఈ ప్రపంచంలో ఇద్దరే సహనశీలురు.వారెవరో శెలవివ్వ గలరా” అంటూ...బిక్కమొహం వేసిన కాళీదాసుతో”ఒకటి భూమి,రెండోది వృక్షం”అని భోద పరచి”ఇప్పుడు నిజం చెప్పండి మీరెవరు?”అని మళ్ళీ అడుగుతుంది ముసలావిడ.... ఓపిక నశించిన కాళిదాసు”నేను మూర్ఖుడను.ఈ మూర్ఖుడికి ఇప్పుడైనా నీళ్లివ్వండి”అని సాగిల పడతాడు.... ఆ అవ్వ నవ్వుతూ”ఇదీ అసత్యమే. ఈ రాజ్యంలో ఇద్దరే మూర్ఖులున్నారు. ఒకరు ఈ రాజ్యాన్ని పాలించే రాజు. అర్హత లేకున్నా ప్రజలపై పెత్తనం చెలాయిస్తున్నాడు. రెండోవాడు ఆ రాజు మెప్పు కోసం అసత్య వాక్యాలు చెప్పే పండితుడు”అని అంటుంది.... ఆ జవాబుతో కాళిదాసుకు కనువిప్పు కలుగుతుంది. ఆ అవ్వ కాళ్ల మీద పడి క్షమాపణలు కోరుతాడు.... ఆ అవ్వ సరస్వతీదేవిగా సాక్షాత్కరించింది. ‘నాయనా! విద్యతో వినయం వృద్ధి చెందాలి,అహంకారం కాదు.కీర్తి,ప్రతిష్ఠల మాయలో పడిపోయిన నీ బుద్ధిని సరి చేయటానికే ఈ పరీక్ష’ అని మంచినీరు అందించి దాహం తీరుస్తుంది. విద్య, అధికారం, ధన బలము తో మనిషికి అహంకారం పెరగకుండా చూసుకోవాలి.

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చీకటి జిఓ ప్రతుల దహనం




**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 14 :** గూడూరు టవర్ క్లాక్ సెంటర్‌లో గురువారం ఏఐఎస్ఎఫ్, పీడీఎస్యూ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాలు ధర్నా నిర్వహించి, వివాదాస్పద ‘చీకటి జీవో’ ప్రతులను దహనం చేశారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు అనుకూలంగా, విద్యార్థి సంఘాలు మరియు ప్రజా ప్రతినిధుల ప్రవేశాన్ని నిషేధించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం దారుణమని నాయకులు విమర్శించారు.కార్పొరేట్ విద్యా సంస్థలలో విద్యార్థి సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులకు ప్రవేశం లేకుండా జీవో తీసుకురావడం దారుణమన్నారు. తక్షణమే జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ముమ్మరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు, పలువురు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## నగరాల్లో సమగ్ర అభివృద్ధి జరగాలంటే మాస్టర్ ప్లాన్ కీలకం

### - జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం,పెన్ పవర్ ఆగస్టు 14 :** అభివృద్ధి చెందుతున్న నగరాల్లో సమగ్ర అభివృద్ధి జరగాలంటే మాస్టర్ ప్లాన్ కీలకమని జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. గురువారం జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు అహుడా సెక్రటరీ రామకృష్ణ రెడ్డి తో కలిసి అనంతపురం మరియు హిందూపురం పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి, మరియు మాస్టర్ ప్లాన్,లేఔట్లు రిజిస్ట్రేషన్ స్కీమ్ (యల్ ఆర్ ఎస్) సంబంధించి సంభందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నగరాల్లో సమగ్ర అభివృద్ధి జరగాలంటే మాస్టర్ ప్లాన్ కీలకమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెట్రోపాలిటన్ ప్రాంతాలు మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూల్స్, 2018 నిబంధనల ప్రకారం అనంతపురము-హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలోని కళ్యాణదుర్గం, రాయదుర్గం మరియు గుత్తి పురపాలక సంఘం పరిధి యొక్క డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్లను రూపకల్పన చేయబడిదని దీని పై ప్రజా అభిప్రాయాల సేకరణ,పూర్తి అవగాహన కలిగించాలన్నారు. మాస్టర్ ప్లాన్ అనేది పట్టణాభివృద్ధికి దిశానిర్దేశం కల్పించే ప్రధాన పథకపత్రం. ఇది నివాస, పారిశ్రామిక, వాణిజ్య, మౌలిక, వినోద రంగాలలో అభివృద్ధి పథకాలను రూపొందిస్తూ, నగరానికి దీర్ఘకాలిక వ్యూహాన్ని నిర్దేశిస్తుందని, భూవినియోగం, రవాణా, రహదారి విస్తరణ, మౌలిక సదుపాయాల ప్రణాళిక, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలను కలిగి ఉండి, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నగర రూపకల్పనకు దోహదపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్య తరగతి ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పట్టణాల పరిధిలో ప్రణాళిక బద్ధంగా సరసమైన ధరలకు టైటిల్ తో కూడిన రెసిడెన్షియల్ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని, అందులో మౌలిక సదుపాయాల కల్పనలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ప్రభుత్వం ఇటీవల అనధికార లేఔట్లు మరియు ప్లాట్ల నియంత్రణ పథకం స్కీం క్రింద 2025 జూన్ 30 కంటే ముందు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మీ అనధికార లేఔట్లు, ప్లాట్లను 90 దినములలో తప్పక ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని క్రమబద్దీకరణ చేసుకోవాలన్నారు. స్థల యజమానులకు ఉపశమనంగా ఓపెన్ స్పేస్ చార్జీలపై 50% సడలింపు వర్తించును. మరియు ఈ నియమాల ప్రకటన తేదీ నుండి 45 రోజుల్లో చెల్లిస్తే పెనాల్టీ చార్జీలపై 10% రాయితీ, 90 రోజుల్లో చెల్లిస్తే 5% రాయితీ వర్తింస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో ప్లానింగ్ అధికారి ఇషాక్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు దుష్యంత్,హరీష్, రేవంత్ ప్రసాద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పోలీసులపై ఫిర్యాదులకు కంప్లైంట్స్ అథారిటీ ఏర్పాటు

**అమరావతి పెన్ పవర్ ఆగస్టు 14 :** రాష్ట్రంలోని పోలీసులపై వచ్చే ఫిర్యాదులను తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీని ఏర్పాటు చేసింది. పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులుగా ముగ్గురు రిటైర్డు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. అథారిటీ సభ్యులుగా రిటైర్డు ఐఎఎస్ ఉదయలక్ష్మి, రిటైర్డు ఐపిఎస్ అధికారులు కెవిబి గోపాలరావు,బత్తిన శ్రీనివాసులును ప్రభుత్వం నియమించింది. వీరు పోలీసులపై వచ్చే ఫిర్యాదులను నమోదు చేసుకుని విచారణ చేస్తారు.

ఉత్తరాంధ్ర జిల్లాలకు విశాఖపట్నం, కృష్ణా, పశ్చిమ గోదావరి,తూర్పు గోదావరి జిల్లాలకు రాజమండ్రి, గుంటూరు, ప్రకాశం,నెల్లూరు జిల్లాలకు గుంటూరు, రాయలసీమ జిల్లాలకు కర్నూలు కేంద్రంగా కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రతి కేంద్రంలో ముగ్గురు రిటైర్డు డిఎస్పి, అడిషనల్ ఎస్పి స్థాయి అధికారులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.



తిరుపతికి విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డికి శ్రీ పద్మావతి అతిథి గృహం వద్ద సాదర స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్.



ఉప విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ గారికి మర్యాదపూర్వకంగా కలిసిన జి.ఇందిరా దేవి.

# ఇరకం గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటాం : ఎమ్మెల్యే నెలవెల విజయశ్రీ





**సూళ్లూరుపేట పెన్ పవర్ ఆగస్టు 14 :** ఇరకం గ్రామ ప్రజలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, వెంటనే ప్రతి ఒక్కరు భూమి పూజ చేసుకుని పునాదులు వేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం సూళ్లూరుపేట తడ మండలం ఇరకం తిరువెంకట నగర్ కుప్పం గ్రామస్తులకు పూడి కుప్పం నందు ఇంటి నివేశ స్థలం పంపిణీ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవెల విజయ్ శ్రీ, ఆర్ డి ఓ కిరణ్మయి, నెలవెల సుబ్రహ్మణ్యం తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈరోజు ఈ మంచి కార్యక్రమానికి రావడం ఆనందంగా ఉందని అన్నారు. రెండు వారాలు క్రితమే ఇరకంకు వచ్చి మీ సమస్యలన్నీ కూడా దగ్గరుండి నేను గౌరవ శాసన సభ్యురాలు గారు కలిసి చూడటం జరిగింది అని తెలిపారు. మీకో చెప్పినట్టుగానే కచ్చితంగా ఆగస్టు 15వ తారీకు ముందు పట్టాలి స్తామని మీకు ఆరోజు మేమిద్దరం మాట ఇవ్వడం జరిగింది దాంట్లో భాగంగానే ఈరోజు 14 తారీఖున మీ అందరికీ కూడా పట్టాలి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సుమారు 172 మంది కుటుంబాలకి ఈరోజు ఇంటి స్థలం పట్టా లు ఇవ్వటం జరుగుతుంది అని తెలిపారు. రెండున్నర సెంట్లు స్థలము ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. మీకు ఇచ్చిన మొత్తం రెండున్నర సెంట్లు భూమి విలువ సుమారుగా కలిపి 10 లక్షలు మీకు ఈరోజు ప్రభుత్వం మీ చేతికి అందజేస్తుంది అని తెలిపారు. వెంటనే అందరు కూడా భూమి పూజ చేసికొని పునాదులు చేసుకోవాలి, అలాగే రెండు బోర్ వెల్ లు మంజూరు చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా ఇల్లు కట్టుకోవటానికి 2 లక్షల 90 వేలు ప్రభుత్వం నుంచి మీకు ఇవ్వడం జరుగుతుంది. అని తెలిపారు. ఎంపీడీవోలు, డిఆర్డిఎ స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు కచ్చితంగా 35000 నుంచి 50 వేల వరకు లోన్ మంజూరు చేసి వారి ఇంటి నిర్మాణానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే ప్రతికాలనీలో కూడా సిసి రోడ్డు, డ్రైనేజ్ లు మంజూరయ్యేలా చూస్తామని తెలిపారు. ఈరోజు కేవలం 172 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, మిగిలిన వారు ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదు అందరికీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. హరిజనవాడ చెందిన వాళ్లు కూడా



ఇక్కడకి రావడానికి ఇష్టపడుతున్నారు వాళ్ళందరినీ కూడా కచ్చితంగా వేరే స్థలం చూసి మన వాళ్లకు కూడా వచ్చే రెండు మూడు నెలల్లో కచ్చితంగా లేఔట్ లు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. గౌరవ ఎమ్మెల్యేకి అదేవిధంగా ఇక్కడ ఉన్న లోకల్ నాయకులు ఇళ్ల స్థలాల కోసం చాలా కష్టపడ్డారని, కలెక్టర్ గా కేవలం అప్రూవ్ చేయడం వరకే నా బాధ్యత కానీ మీరందరూఅనుకున్నారు కాబట్టే ఈ రోజు ఇంతటి మంచి కార్యక్రమానికి మనం చేసుకుంటున్నాము అని అన్నారు. మీరందరూ కూడా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు. ఇంతటి మంచి కార్యక్రమానికి పిలిచినందుకు ఇరకం ప్రజలందరికీ నా కృతజ్ఞతలు అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈరోజు ఇళ్లస్థలాల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. నేను మొట్టమొదటిగా ఎమ్మెల్యే అయిన తర్వాత ఈ విషయం గురించి తెలుసుకోవడం ఈరోజు ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంలో కూడా వీరికి ఇళ్ల స్థలాలు రాకుండా అడ్డుపడడం జరిగిందని తెలిపారు. ఈరోజు ఈ గ్రామ ప్రజలకు ఇళ్ల స్థలాలు రావడానికి ప్రధాన కారణమైన కలెక్టర్ గారు, జాయింట్ కలెక్టర్గారు ఆర్డిఓ గారు, ప్రజా ప్రతినిధులు ప్రతిరోజు ఈ విషయం గురించి మాట్లాడి మంజూరయ్యేలా ఎంతో కృషి చేశారని తెలిపారు. 172 మందికి ఇళ్ల స్థలాలు పట్టాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పేదల పక్షాన ఉంటారని, మహిళా పక్షపాతి అని తెలిపారు. జిల్లా కలెక్టర్ గారు కలెక్టర్ గారు పదవీ బాధ్యత చేపట్టినప్పటి నుంచి సూళ్లూరుపేట నియోజకవర్గ, తడ మండలం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన వారి అండగా ఉండి అన్ని రకాలుగా ఆదుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తడ తాసిల్దార్ శరత్ బాబు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి అధికారులు కృషి చేసి మంచి ఫలితాలు సాధించాలి




**(3వ పేజీ తరువాయి)** అన్నారు. మునుపటి సమావేశంలో శాఖల వారిగా లక్ష్యాలను నిర్దేహించడం జరిగిందని, కేటాయించిన లక్ష్యాలను ఎంతమేరకు పూర్తి చేసారో, ఇంకా పూర్తి కాకపోతే వాటికి గల కారణాలను తెలుపాలని, తమ వైపునుండి కాని ప్రభుత్వం నుండి కాని లక్ష్యాలను చేరుకోవడానికి సహాయ సహకారాలు కావాలంటే తెలుపాలని వివిధ శాఖ ల అధికారులను అడిగి తెలుసు కొన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, పి–4 వంటి ప్రాథమిక ప్రభుత్వ కార్యక్రమాలు జిల్లాలో అమలవుతున్న తీరుపై రాష్ట్ర ప్రభుత్వం ర్యాంకింగ్ చూస్తుందని ప్రధానంగా జిల్లా అధికారులు పురోగతి సాధించాలని అన్నారు. (ఫార్మ్ మెకనైజేషన్) వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా, రైతులు తక్కువ సమయంలో ఎక్కువ భూమిని సాగు చేయగలరు, తద్వారా పంట దిగుబడి పెరుగుతుంది అని ఆ దిశలో సంబంధిత అధికారులు కృషి చేయాలి అని అన్నారు. Agri tech అనే అధునాతన సాంకేతికను ఉపయోగించి పంట దిగుబడి లో అధునాతన పద్ధతులను పాటిస్తూ పంట దిగుబడులను పెంచుకోవాలన్నారు. సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి ఎస్.సి, ఎస్.టి వారు లబ్ధి పొందేలా చూడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ చీఫ్ సెక్రటరీ వారు ఇచ్చిన సలహాలను తప్పకుండా పాటిస్తు, ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేలా జిల్లా యంత్రాంగం అహర్నిశలు కృషి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా అధికారులు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని. అనుకున్న సమయంలోపు లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి మూడో నెలలకు ఒకసారి లక్ష్యాలను నిర్దేశించికొని వాటిని చేరుకునేలా జిల్లా అధికారులు పని చేయాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం సంబంధించి రైతులందరికీ వారి ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందని మిగిలిన వారికి కూడా త్వరలోనే జమ చేయడం జరుగుతుందని, జిల్లాలో 80 శాత సబ్సిడి పై డ్రోన్ అందించామని, వినియోగం పై రైతులందరికీ అవగాహన కల్పిస్తున్నామని ఇన్చార్జి జోనల్ ఆఫీసర్ కి తెలిపారు. PMDS విధానం సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని, రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వాడకాన్ని తగ్గిస్తుందనీ అన్నారు.ఈ విత్తనాలు ను రైతులు వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా మామిడితో పాటు ఇతర అంతర పంటలను వేసుకొనేలా లక్ష్యంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లకిలో ఊరేగిన శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ఆగస్టు 14 :** శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం అనుబంధ ఆలయమైన ఊరందూరు గ్రామంలో వెలసియున్న శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగుతున్నాయి. అందులో భాగంగా పల్లకి సేవ కన్నుల పండువగా ఆలయ అర్చకులు, అధికారులు నిర్వహించారు. ముందుగా పల్లకిని వివిధ పుష్పాలతో విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ఆసీనులు గావించి గ్రామోత్సవం నిర్వహించారు.

## 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ముస్తాబైన కార్యాలయాలు, విద్యాసంస్థలు

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 14 :** భారత 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఈనెల 15వ తేదీ శుక్రవారం ఘనంగా జరుపుకునేందుకు కొమరోలు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు ముస్తాబయ్యాయి. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై ఆందోళన ,సందేహాలు వ్యక్తం అయ్యాయి. అయితే గురువారం ఉదయం నుంచి ఆకాశం నిర్మలంగా ఉంటూ కొద్దిపాటి ఎండ కూడా కాసింది. దీనితో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో విద్యాసంస్థలలో భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతీయ జెండాల ఆవిష్కరణ కొరకు ఏర్పాట్లతో పాటు కార్యాలయాలు, విద్యాసంస్థల ప్రాంగణాలను మూడు రంగుల తోర ణాలతో అందంగా అలంకరించారు. కొమరోలులోని తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, వెలుగు, ఉపాధి హామీ పథకం, విద్యుత్ శాఖ, మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయం, గ్రామ సచివాలయాల కార్యాలయాలు, తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు .అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పశు వైద్యశాల, పోలీస్ స్టేషన్, బ్యాంకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ,ప్రభుత్వ ఉన్నత పాఠశాల అంగన్వాడీ కేంద్రాలు, మాజీ సైనికుల కార్యాలయం, ప్రభుత్వ హాస్టల్ల లో జాతీయ జెండాల ఆవిష్కరణకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి జాతీయ జెండాల ఆవిష్కరణ కార్యక్రమాలు ఉంటాయని, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల నిర్వాహకులు తెలిపారు.

## పేదలకు న్యాయ సేవాధికార సంస్థ సహకారం

– న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం




**ఒంగోలు, పెన్ పవర్ జూలై 14 :** ప్రభుత్వం అందించే కుల ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆర్థికంగా బలహీనమైన వారికి ఇచ్చేటువంటి పత్రాల విషయంలో స్వయం ఉపాధి పొందే విషయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తమ వంతు సహకారం అందిస్తుందని జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. గురువారం నగరంలోని రూడ్ సెట్ కార్యాలయంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మండల న్యాయ సేవా కమిటీలు అర్హులైన వారికి ఉచితంగా న్యాయ సహాయం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలలో అర్హులైన వారికి అందే విధంగా న్యాయ సేవాధికార సంస్థలు పనిచేస్తాయని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉచితంగా న్యాయవాది నియమించి వారు న్యాయస్థానాల్లో న్యాయం పొందటానికి సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఒంగోలు నగర రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రెడ్డి, రూట్ సెట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కెనరా బ్యాంక్ లీడ్ మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

## ఆ ప్రేమను పొందగలిగిన వాళ్ళు నిజంగా ధన్యులే....





**కడప పెన్ పవర్ ఆగస్టు 14 :** చక్కని కథ. అనగనగా ఓ ఊళ్ళో రాముడ్ని కొలిచే వెంకట్రావు అనే భక్తుడు ఉండేవాడు. అయితే అతను బంగారం పట్టినా మట్టయ్యేది. దాంతో దరిద్రాన్ని అనుభవించేవాడు. ఓ రోజు అతని భార్య అతనికి ఓ సలహా ఇచ్చింది. రాముడ్ని మన దరిద్రం తీర్చమని ప్రార్థించరాదూ? ఆయన మీ కోరిక తప్పక తీరుస్తాడు"."పిచ్చిదానా! మనకేం కావాలో ఆయనకు తెలీదా? అందుకు నేనాయనకు సూచనలు ఇవ్వలేను" అని అతను ఒప్పుకోలేదు. ఆ రాత్రి రాముడు అతనికి కలలో కనబడి చెప్పాడు. "నీ ఇంట్లోని గూట్లో ఆరు రూపాయలు ఉన్నాయి కదా?అవి తీసుకొని రేపు సాయంత్రానికల్లా నువ్వు పెద్ద బజారుకి వెళ్ళు. అక్కడ ఆరు రూపాయలకి నీకు ఇష్టమైంది ఏది కనబడితే అది కొను. నీ దరిద్రం తీరుతుంది."ఉదయం నిద్రలేవగానే తన భార్యకి ఆ కల గురించి చెప్పి, అతను సైకిలు మీద పెద్ద బజారుకి బయలు దేరాడు. ఓ చోట కోలాటం కర్రలు నచ్చి దాని ధరని అడిగాడు. జత పదిలి రూపాయలు. ఇంకొంచెం ముందుకు సాగాడు, వేలంపాట వేసే ఓ హాల్లో బొమ్మలని వేలం వేస్తున్నట్లు బయట బోర్డుని చూసి లోపలకి వెళ్ళాడు. గోడకి ఓ పెద్ద చిత్రకారుడు గీసిన బొమ్మలు వేలాడుతున్నాయి. వాటిని కొనడానికి ఖరీదైన దుస్తుల్లో డబ్బున్న వాళ్ళు చాలామంది వచ్చారు. అతను వెనక్కి తిరిగిపోతుంటే పిచ్చి గీతాలతో గీసిన ఓ బొమ్మని చూపించి చెప్పారు నిర్వాహకులు. దీని పేరు శ్రీ రామచంద్రుడు. దీన్ని గీసింది దీపక్ అనే ఆరేళ్ళ కుర్రాడు. మా పాట అయిదు రూపాయలు."చిన్న పిల్లవాడు గీసిన ఆ నైపుణ్యం లేని బొమ్మని కొనడానికి ఎవరూ ముందుకు రాలేదు. అసహనంగా పెద్ద చిత్రకారుడి బొమ్మల వేలంపాట మొదలవడం కోసం వారంతా వేచి చూడసాగారు. వేలంపాటదారుడు పాట ప్రారంభించి ఈ బొమ్మ ఖరీదు ఐదు రూపాయలు అంటుంటే ఎవరూ పాట పాడకపోవటంతో "మొదటిసారి అయిదు రూపా యలు... రెండవసారి... అయిదు రూపాయలు." అనడంతో, వెంకట్రావు గట్టిగా 'ఆరు రూపాయలు' అన్నాడు. "ఆరు రూపాయలు, ఒకటోసారి... రెండోసారి అంటున్నా "దాన్ని కొనడానికి అక్కడున్న వారు ఎవరూ ముందుకు రాకపోవడంతో, 'మూడోసారి' అని డబ్బు తీసుకుని ఆ బొమ్మని వేలంపాట నిర్వాహకులు వెంకట్రావుకి ఇచ్చారు. అక్కడున్న వాళ్ళంతా ఆ బొమ్మని కొన్న వెంకట్రావు వంక వింతగా చూసారు. ఆ తరువాత "వేలంపాట మొత్తం ముగిసింది." అని చెప్పారు నిర్వాహకులు. అదేమిటి? ఇంకా గోడకి వేలాడే ఆ అసలు బొమ్మలని వేలం వేయాలిగా?" అడిగారు కొనడానికి వచ్చిన వాళ్ళు. "ఈ బొమ్మలని గీసిన చిత్రకారుడు అతని వీలునామాలో ఏం రాసాడో వినండి. అకాల మృత్యువువాత పడిన తన కొడుకు గీసిన బొమ్మని మొదటగా అయిదు రూపాయలతో వేలం వేయాలని, దాన్ని ఎవరు కొంటే వారికి తను గీసిన చిత్రాలన్నిటిని ఉచితంగా ఇవ్వాలని రాసాడు. కొడుకు గీసిన అసంపూర్ణ చిత్రానికి తన ప్రేమతో ఎంతో విలువ చేకూర్చాడు... ఎందుకంటే తండ్రిగా తన కొడుకు గీసిన బొమ్మ మీద అతని ప్రేమ అలాంటిది. కాబట్టి మీరు కోరుకున్న చిత్రాలని మీరు ఇతని నుండి కొనుగోలు చేయండి."అన్నారు. మిత్రులారా ! ఎవరైనా దేవుణ్ణి కానీ, దేవుడిచ్చిన మనసుని కానీ నిజంగా ప్రేమించగలిగితే... అతని విలువకు పదింతల విలువను చేకూర్చడానికి, అవి మీకు సహకారం అందించడానికి ఒక తండ్రిగా మీ వెంట ఉంటాయి... ఆ ప్రేమని పొందగలిగిన వాళ్ళు నిజంగా ధన్యులే సుమా

## జగన్ కంచుకోట పులివెందులలో టీడీపీ ఘన విజయం




**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 14 :** పులివెందుల ప్రజలు కు స్వాతంత్ర్యం జెడ్పీటీసీ ఉప ఎన్నికలద్వారా లభించిందని, అక్కడి ప్రజలు అరాచకం వద్దు, అభివృద్ధే ముందు అంటూ ఉపఎన్నికల్లో తీర్పుని చ్చారని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలో గత 30 ఇండ్లలో ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు జరిగిన దాఖలాలు లేవని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ కుటుంభం ఎప్పుడు దౌర్జన్యం, బెదిరింపులతో ఏకగ్రీవాలతో ప్రజలు ఓటుహక్కు వినియోగిచుకోకుండా చేశారని, నేడు కూటమి ప్రభుత్వం ఉపఎన్నికలు రాజ్యాంగ బద్దంగా ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలు కసితీరా ఓటువేశారని అశోక్ రెడ్డి విమర్శించారు. పులివెందుల ప్రజలకు వై ఎస్ కుటుంభం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేకుండా చేశారని, నేడు అక్కడి ప్రజలు కసితో తెలుగుదేశం పార్టీని గెలిపించి జగన్ కోటకు బీటలు వారింప చేశారన్నారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి మనసు మార్చుకుని మానవత్వంతో మాట్లాడాలని అశోక్ రెడ్డి హితవుపలికారు. నీపార్టీని ప్రజలు మర్చి పోయే రోజులు దగ్గర పడ్డాయన్నారు. రీపోలింగ్ అడిగింది మీరే పోలిం గును బహిష్కరిస్తామన్నది మీరేనని, కానీ ప్రజలు ఎన్నికను బహిష్క రించక ఓటుహక్కు ను వినియోగించుకొని తగిన గుణపాఠం చెప్పారని , ఎద్దేవాచేశారు. పులివెందుల లో సాంస్కృతి టిడిపి కూటమి మార్చిందని జగన్మోహన్ రెడ్డి చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. మీ సంస్కృతి ఎన్నికలు లేకుండా చేయటమా అని ప్రశ్నించారు? సజావుగా ఎన్నికలు జరిగితే మీ సంస్కృతి మారిందా !! ఏది ప్రజాస్వామ్యమో , ఇది అరాచకం మో పులివెందుల ప్రజలు నిరూపించారన్నారు.

నీ అడ్డలో తెలుగుదేశం జెండా రెప రెపలాడిందని నీకోట బదలు అందని అన్నారు. ఒంటిమిట్ట పులివెందుల లో రెండుచోట్ల నీకు ప్రజలు చుక్కలు చూపించారని అశోకరెడ్డి ఎద్దేవాచేశారు. ఈ ఉపఎన్నిక ఏపీ రాజకీయాల్లో సంచలనం నమోదయిందన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా వైఎస్ కుటుంబానికి కంచుకోటగా నిలిచిన పులివెందులలో టీడీపీ సత్తా చాటిందన్నారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో వైసీపీ ఘోర పరాజయాన్ని మూటకట్టుకుందని. జగన్ అడ్డాలో టీడీపీ అందరి అంచనాలకు మించిన ఆధిక్యతతో ఘన విజయాన్ని సాధించిందన్నారు. టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి (బీటెక్ రవి సతీమణి ) 6,050 ఓట్ల భారీ మెజార్టీతో జయకేతనం ఎగురవేశారన్నారు. వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారన్నారు. పులివెందుల ఉప ఎన్నికలో మొత్తం 8,103 ఓట్లు పోలయ్యాయని, మారెడ్డి లతారెడ్డికి 6,735 ఓట్లు పడ్డాయి. వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డికి కేవలం 685 ఓట్లు మాత్రమే పడ్డాయన్నారు. లతారెడ్డికి, హేమంత్ రెడ్డికి హోరాహోరీ పోరు ఉంటుందని అందరూ భావించారు. కానీ, వైసీపీ అభ్యర్థి కనీసం వెయ్యి ఓట్లు కూడా సాధించలేకపోయారు. జగన్ గడ్డపై ఘన విజయం సాధించడంతో కూటమి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొందన్నారు. ఘోర పరాభవంతో వైసీపీ శ్రేణులు డీలా పడ్డాయని పేర్కొన్నారు.

## పులివెందుల ఫలితం జగన్ అహంకారానికి గుణపాఠం : ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 14 :** కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడాన్ని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు స్వాగతించారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైకాపా ఓటమి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అహంకారానికి ఒక గుణ పాఠం లాంటిదని ఆయన పేర్కొన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకుని మంచి ప్రభుత్వం వైపు నిలబడ్డారని దామచర్ల పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలలో 11 అసెంబ్లీ సీట్లకు పరిమితమై, నేడు పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికలలో వైకాపా ఓటమి ఫలితాలు వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి అహంకారానికి ప్రజలు ఇచ్చిన తీర్పుగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు అభివర్ణించారు. పత్రికా సమావేశంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడడం వింతగా ఉందన్నారు. పేదలకు న్యాయ సేవాధికార సంస్థ సహకారం –

## శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 14 :** స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులతో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బృందావనాన్ని తలపించేలా పాఠశాల ఆవరణ అంతా అలంకరించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు మరియు గోపికల వేషధారణలో వచ్చి అందరిని అలరించారు. అద్భుతమైన అలంకరణతో శ్రీకృష్ణునికి పూజని నిర్వహించి, ప్రీ ప్రైమరీ విద్యార్థులతో ఉట్టిని కొట్టించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎ.రూపా దేవి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు ఈ భూమిపైన తల్లి గర్భం నుంచి జన్మించి జీవించినటువంటి మహోన్నతుడు, అపార మేధావి, కర్తవ్యాన్ని బోధించే గురువు, నిత్య ఆరోగ్యంతో ఉండేందుకు సూచనలు చెప్పిన గొప్ప వైద్యుడు. శ్రీకృష్ణుడు మనకు నేర్పించిన ధర్మం ఏ మతానికి సంబంధించినది కాదు అది మానవ జీవితం అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎ.జి.ఎం సురేష్ మాట్లాడుతూ మానవ మనుగడను నిర్దేశించే మార్గదర్శి అయినటువంటి భగవద్గీతను మనకు అందించినటువంటి గొప్ప మహనీయుడు శ్రీకృష్ణుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ అమ్మాజీ, ఇన్చార్జులు కల్పన, వాసంతి, ఎ.ఓ.సురేష్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్న తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు





**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 14 :** పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్న తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొనడం జరిగినది. ఈ సమావేశం నందు భవిష్యత్తులో పార్టీ నీ ప్రజలలోకి తీసుకువెళ్లడానికి ఏ విధమైనటువంటి కార్యాచరణ రూపొందించాలి, అదేవిధంగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు సైనికుల వలె పని చేసి పార్టీ పునర్నిర్మాణం చేయాలని పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా నూతనంగా నియమింపబడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా నియమితులైన జేడీ శీలం మరియు మస్తాన్ వలి, ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, జిల్లా యువజన అధ్యక్షులు సీతారాం, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఫయాజ్, జిల్లా ఓబీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీను గౌడ్, భాస్కర్ రెడ్డి, బాలరాజు రెడ్డి,రజ్జిక్, తదితరులు పాల్గొన్నారు.

## గతంలో పులివెందుల ఎన్నికలు అప్రజాస్వామ్యంగా జరిగాయి, అభివృద్ధి సంక్షేమం కి పట్టం కట్టిన ఒంటిమిట్ట పులివెందుల ప్రజలు:

- మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 14:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కిడారి క్యాంప్ కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ముందుగా పులివెందుల జెడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి , ఒంటిమిట్టి జెడ్పీటీసీ అభ్యర్థి ముద్దు కృష్ణా రెడ్డి కి అభినందనలు తెలిపారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ పులివెందులలో వైసీపీ కి డిపాజిట్లు కూడా రాకపోవడం జగన్ కి చెంప పెట్టు అని అన్నారు. గతంలో పులివెందుల లో ఎన్నికలు అప్రజాస్వామ్యం గా జరిగాయి ప్రస్తుతం ప్రజాస్వామ్యం బద్ధంగా పులివెందుల ఎన్నికలు జరిగాయి. పులివెందుల ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చింది. పులివెందుల ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకున్నారు. ప్రజలు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకున్నారు. గతంలో నామినేషన్ వేయడానికి నాయకులు భయపడే పరిస్థితి. ఈసారి నాయకులు స్వేచ్ఛగా నామినేషన్లు వేశారు అభివృధి సంక్షేమం కి ప్రజలు పట్టం కట్టారని పులివెందుల గడ్డపై టిడిపి జెండా ఎగిరింది అని ఒక ఉప ఎన్నికతో పులివెందుల కోట బద్దలైంది. దశాబ్దాల బానిస సంకెళ్లను తెంచేసింది. వైసిపి అభ్యర్థికి కనీసం డిపాజిట్ రాలేదు.ఇది వైసిపి ఓటమి కాదు జగన్ అహంకారానికి చెంప దెబ్బ. అవినీతి అరాచకానికి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు. భయం లేకుండా ఓటేసిన పులివెందుల ప్రజలదే గెలుపు అని అన్నారు.

## గవర్నర్ ఆహ్వానం అందుకున్న బాక్సర్ బొంతు మౌనిక

**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఆగస్టు 14) :**అనకాపల్లి జిల్లా నర్సీపట్నం కు చెందిన ప్రతిభావంతురాలు, బాక్సర్ బొంతు మౌనికకు గవర్నర్ కార్యాలయం నుండి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గవర్నర్ బంగ్లాలో ప్రముఖులకు ఏర్పాటు చేసే విందులో పాల్గొనాలని గవర్నర్ కార్యదర్శి ద్వారా ఆహ్వాన పత్రం అందినట్లు జిల్లా క్రీడా అధికారి ఎల్.వి. రమణ తెలిపారు. గత 5 సంవత్సరాలుగా శాప్ బాక్సింగ్ సెంటర్లో కోచ్ అబ్బు శిక్షణలో ఉన్న మౌనిక, ఇప్పటివరకు 10కి పైగా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని 1 స్వర్ణ, 2 రజత, 1 కాంస్య పతకాలు సాధించింది. అలాగే 14 రాష్ట్ర స్థాయి పోటీల్లో 8 స్వర్ణ, 2 రజత పతకాలతో విశేష ప్రతిభను ప్రదర్శించింది. ఇటీవల హర్యానాలో జరిగిన ఇండియా బాక్సింగ్ ప్రత్యేక శిబిరంలో కూడా మౌనిక తన ప్రతిభాపాటవాలను చూపి అందరి ప్రశంసలు అందుకుంది. మౌనిక విజయాలను గుర్తించిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ సిఫారసు మేరకు గవర్నర్ కార్యాలయం నుండి ఆహ్వానం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ఆహ్వానం రావడంతో నర్సీపట్నం పట్టణంలో క్రీడాభిమానులు, స్థానిక ప్రజలు, ప్రముఖుల నుండి మౌనికపై ప్రశంసల జల్లు కురుస్తోంది. కోచ్ అబ్బు మాట్లాడుతూ మౌనిక కృషి, క్రమశిక్షణ, ప్రతిభ ఈ స్థాయికి చేర్చాయి. భవిష్యత్తులో దేశానికి అంతర్జాతీయ పతకాలు అందించడం ఆమెకు సాధ్యమని అభినందించారు.



## దేవరపల్లి పంచాయతీలో వైసీపీ గ్రామ కమిటీ ఏర్పాటు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి గ్రామ పంచాయతీలో మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్,ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో వైసీపీ నూతన పంచాయతీ కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి.దేవరపల్లి పంచాయతీ వైసిపి అధ్యక్షుడు గా కుమ్మరి రామలింగం,ప్రధాన కార్యదర్శిగా జర్త బాబురావు,రైతు విభాగం అధ్యక్షురాలుగా దేవరాజు పద్మ, రైతు విభాగం ప్రధాన కార్యదర్శి పాంగి రమేష్, ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు.ఈ సందర్భంగా "బాబు షూరిటీ - మోసం గ్యారంటీ" అనే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి,జీకే వీధి వైసీపీ మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, రీమల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, కార్యదర్శి పాతూను లక్ష్మణ్, మండల కార్యవర్గ సభ్యులు దేవరాజు ఉదయ్ భాస్కర్, మండల యూత్ అధ్యక్షుడు కొర్ర బాబి, మాజీ జడ్పీటీసీ మచ్చల మత్స్య రాజు, సీనియర్ నాయకులు కంకిపాటి నారాయణ, జీకే వీధి సూపర్ సర్పంచ్ కొర్ర కృపా, దేవరపల్లి పంచాయతీ సీనియర్ నాయకులు బాబురావు, రవి, రామారావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బజ్జీ వివాదం.. తరువాత దాడి



**ముగ్గురు అరెస్ట్**

**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగస్టు 14) :**నర్సీపట్నంలో బజ్జీ వివాదం ఘర్షణకు, ఆ తరువాత దాడికి దారితీసింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

పోలీసులు అందించిన సమాచారం ప్రకారం ఆగస్టు 11న సాయంత్రం నర్సీపట్నం పట్టణంలోని ఒక వైన్‌షాప్ సమీపంలోని పాన్‌షాప్ వద్ద బజ్జీల విషయమై, వెలమవీధికి చెందిన పప్పల వరప్రసాద్ నాయుడుకు, కాపువీధికి చెందిన కొంతమంది వ్యక్తులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ గొడవను మనసులో పెట్టుకున్న ఆ వ్యక్తులు, అదే రోజు రాత్రి వెలమవీధిలో వరప్రసాద్ నాయుడిపై చంపాలనే ఉద్దేశ్యంతో ఐరన్ రాడ్, బీరు బాటిల్, కత్తులతో దాడి చేసి గాయపరిచారు. ఈ సంఘటనపై నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డీఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో ఎస్సై ఉమామహేశ్వరరావు, ఎస్సై రమేష్, రూరల్ ఎస్సై రాజారావు లతో కూడిన మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశారు. దర్యాప్తులో భాగంగా, ఈ కేసులో సంబంధం ఉన్న సేనాపతి రవికిరణ్, మంతిన త్రిమూర్తులు, సకల లోవకుమార్ లను గురువారం మధ్యాహ్నం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. ఈ కేసులో ఇంకా కొంతమందిని అరెస్ట్ చేయాల్సి ఉందని సిఐ రేవతమ్మ తెలిపారు.

## సమాజానికి మహిళలు ఆదర్శంగా ఉండాలి.

**జిల్లామహిళ పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి వేణుగోపాల్.**



**డుంబ్రిగుడ, పెన్ పవర్,ఆగస్టు 14:**-నేటి సమాజానికి మహిళలు ఆదర్శంగా ఉండాలని అల్లూరి జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం సందర్శించి సమాజంలో మహిళల పాత్ర గురించి, మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు చదువుతోపాటు క్రీడలు అన్నిటిలో ముందుండి సమాజానికి ఆదర్శంగా ఉండాలని చెప్పారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఆనాటి పెద్దలు అన్నట్టుగా నేటి మహిళలే రేపటి సమాజానికి ఆదర్శం కావాలని చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థినిలు విద్యపై దృష్టి పెట్టి బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలని చెప్పారు. చెడు మాటలు విని చెడు మార్గాలకు ప్రయాణించి, చెడు వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోకుండా ఉండాలని చెప్పారు. నేటి సమాజంలో మహిళలపై తరచుగా జరుగుతున్న అత్యాచారాలను దృష్టిలో పెట్టుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు ఎటువంటి సంఘటనలు జరిగిన తక్షణమే పోలీస్ శాఖకు సమాచారం అందుతుందని చెప్పారు. మహిళలు ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పటికీ కూడా వెనకడుగు వేయకుండా ధైర్యంతో పోలీసులకు తక్షణమే సమాచారం అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ పాపి నాయుడు పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి మహిళలు ఆదర్శంగా ఉండాలి.



**జిల్లామహిళ పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి వేణుగోపాల్.**

**డుంబ్రిగుడ, పెన్ పవర్,ఆగస్టు 14:**-నేటి సమాజానికి మహిళలు ఆదర్శంగా ఉండాలని అల్లూరి జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం సందర్శించి సమాజంలో మహిళల పాత్ర గురించి, మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు చదువుతోపాటు క్రీడలు అన్నిటిలో ముందుండి సమాజానికి ఆదర్శంగా ఉండాలని చెప్పారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఆనాటి పెద్దలు అన్నట్టుగా నేటి మహిళలే రేపటి సమాజానికి ఆదర్శం కావాలని చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థినిలు విద్యపై దృష్టి పెట్టి బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలని చెప్పారు. చెడు మాటలు విని చెడు మార్గాలకు ప్రయాణించి, చెడు వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోకుండా ఉండాలని చెప్పారు. నేటి సమాజంలో మహిళలపై తరచుగా జరుగుతున్న అత్యాచారాలను దృష్టిలో పెట్టుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు ఎటువంటి సంఘటనలు జరిగిన తక్షణమే పోలీస్ శాఖకు సమాచారం అందుతుందని చెప్పారు. మహిళలు ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పటికీ కూడా వెనకడుగు వేయకుండా ధైర్యంతో పోలీసులకు తక్షణమే సమాచారం అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ పాపి నాయుడు పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

**జనసేన నేత గొర్లె వీర వెంకట్ పిలుపు**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 14:**ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలం ఈ స్వాతంత్ర దినోత్సవం అని అరకు పార్లమెంట్ జనసేన ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ఔన్నత్యాన్ని గౌరవించుకోవడమే ప్రతి భారతీయుని బాధ్యతగా ఆయన పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు, మీడియా వర్గాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన పత్రికాముఖంగా విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ,"ప్రతి ఒక్కరూ తమ హక్కులను పరిరక్షించుకుంటూ, సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి.మన దేశం పట్ల గౌరవాన్ని చాటేలా, అభివృద్ధికి తోడ్పడేలా కృషి చేయాలి" అని సూచించారు.దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తిని నేటి తరాలు తెలుసుకోవాలని, వారి ఆశయాలను నెరవేర్చే విధంగా మనం ముందుకు సాగాలని పేర్కొన్నారు. "స్వాతంత్ర దినోత్సవం ఒక్క పండుగ కాదని, ఇది ఒక బాధ్యతను గుర్తుచేసే రోజు" అని వివరించారు.



## కేకే రాజును మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి శ్రేణులు




**గాజువాక పెన్ పవర్ , ఆగస్టు 14:**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారేడుపూడి పరదేశి ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేకే రాజును మర్యాదపూర్వకంగా కలిశారు . గాజువాక నియోజవర్గంలో ఉన్న జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కమిటీలో ప్రాధాన్యత కల్పించి పార్టీలో కష్టపడి పనిచేసే ఎస్సీ సెల్ కార్యకర్తలకు మహిళా సోదరీమణులందరికీ సంపర్తి స్థానం కల్పించాలని ఎవరైతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలో పనిచేస్తున్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫస్ట్ నుండి పార్టీలో పని చేస్తున్నారో వారికి జిల్లా కమిటీ లోనే రాష్ట్ర కమిటీ లోనే గాజువాక నియోజకవర్గం లో కమిటీలో ప్రాధాన్యత కల్పించాలని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిం దన్నారు

ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న మారేడుపూడి పరదేశి, గంగులూరు రోజా రాణి, ములకలపల్లి వెంకటేష్, కాకినాడ పెంటారావు , టేకేటి శ్రీను ,ఇంటికి బిల్లి ప్రకాష్ , పెద్దాడ ప్రసాద్ , ఎలబిల్లి శంకర్రావు, ఈదలపాక మంగరాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోగుల సౌకర్యార్థం ప్రాంతీయ ఆసుపత్రికి వాటర్ డిస్పెన్సర్ అందించిన గ్రీన్ ఫీల్డ్ హైవే యస్ ఆర్ సి యాజమాన్యం.

**కళ్యాణదుర్గం శాసనసభ్యుడు సురేంద్రబాబు జన్మదిన వేడుక సందర్భంగా ఆసుపత్రికి వాటర్ డిస్పెన్సర్ అందజేత.**

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 14 :** స్థానిక ఏరియా ఆసుపత్రికి వచ్చే ప్రజలు, రోగుల సౌకర్యార్థం ఎస్ ఆర్ సి అధినేత, కళ్యాణదుర్గం శాసనసభ్యులు అలిమినేని సురేంద్ర బాబు జన్మదినం సందర్భంగా గ్రీన్ ఫీల్డ్ హైవే యాజమాన్యం, ఎస్ ఆర్ సి కంపెనీ ప్రాజెక్ట్ ఇంచార్జ్ రంజిత్ కుమార్, సత్యనారాయణ, ప్రసాద్ లు చింతపల్లి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వచ్చే ప్రజలు, రోగుల సౌకర్యార్థం గురువారం ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సమక్షంలో ఎస్ ఆర్ సి యాజమాన్యం ఆసుపత్రి సూపరిండెండెంట్ నీలవేణికి వాటర్ డిస్పెన్సర్ ను బహుమతిగా అందజేశారు. అలిమినేని సురేంద్రబాబు పుట్టినరోజును సేవా దృక్పథంతో నిర్వహించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వారు తెలిపారు. చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి అందజేసిన ఈ వాటర్ డిస్పెన్సర్ రోగులకు, వారి సహాయకులకు ఎంతగానో ఉపయోగపడనుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. కంపెనీ సిబ్బంది చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల స్థానికులు, ఆసుపత్రి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వాసవి, డాక్టర్ ఇందిర ప్రియాంక, డాక్టర్ రుక్మిణి, డాక్టర్ లావణ్య, డాక్టర్, సంతోష్, డాక్టర్ చంద్రశేఖర్, నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు. మరియు ఎస్ ఆర్ సి కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.




## రైతు సంబరం ర్యాలీ లో పాల్గున్న ఎమ్మెల్యే, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు.



**చోడవరం పెన్ పవర్ ఆగష్టు 14:**చోడవరం నియోజికవర్గంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ద్వారా కేంద్రం సాయంతో వ్యవసాయంలో పెట్టుబడికి తొలివిడత సాయం కింద రైతులు అకౌంట్లో నేరుగా డబ్బులు పడినందున కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ కొత్తూరు జంక్షన్ నుండి వ్యవసాయ మార్కెట్ వరకు నిర్వహించిన రైతు సంబరం సభలో ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు మరియు రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు గునూరు మల్లు నాయుడు రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటా గంగాధర్ మరియు నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొని రైతు రథం ట్రాక్టర్లు మీద పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పెట్టుబడి సాయం పంట అమ్మకం వరకు అండగా నిలుస్తుంది అని వ్యవసాయంలో టెక్నాలజీని ప్రవేశపెట్టి మరింత సులభతరం చేస్తూ%ా%. గత ప్రభుత్వంలో కేవలం రూ.13,500 ఇస్తే.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పాలనలో కూటమి ప్రభుత్వం రైతులకు ప్రతి సంవత్సరం రూ.20 వేల సాయం అందిస్తోంది అని తెలియజేశారు

# వరదల్లో చిక్కుకున్న 1200 మంది.. మరణించిన వారి సంఖ్య ఎంతంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** కొన్ని రోజులుగా వర్షాలు ముంచెత్తుతున్నాయి. దేశంలోని పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. జమ్మూ-కశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలోని చషోటి గ్రామ సమీపంలో వరదల కారణంగా గురువారం భారీ ప్రాణనష్టం సంభవించిందని జాతీయ మీడియా తెలిపింది. మధ్యాహ్నం సమయంలో మచైల్ మాతాయాత్ర మార్గంలో సంభవించిన భారీ వరదలతో 37 మంది వరకు మరణించారు. వారిలో ఎక్కువ మంది యాత్రికులు ఉన్నట్లు తెలుస్తుంది. 100 మందికి పైగా గాయపడ్డారని ఆ రాష్ట్ర అధికారులు చెప్తున్నారు. అనేక మంది గల్లంతవడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సహాయక బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్తున్నారు. మృతుల్లో ఎక్కువ మంది మచైల్ మాతా ట్రెక్కింగ్ చేస్తున్న యాత్రికులేనని జమ్మూ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బీఎస్ టుటి తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**మచైల్ మాతా భక్తుల ట్రెకింగ్ ప్రదేశాన్ని తాకిన వరద..**

9,500 అడుగుల ఎత్తైన మచైల్ మాతా ఆలయానికి వెళ్లే మార్గంలో చివరి ప్రదేశం అయిన చోసిటిని భారీ వరద తాకింది. మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంటల మధ్య వందలాది మంది గుమిగూడారు. ఆలయానికి చేరుకునే చివరి 8.5 కిలో మీటర్ల ట్రెక్ గ్రామం నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పటికీ సహాయక బృందాలు 65 మందిని రక్షించినట్లు అధికారులు తెలిపారు, భారీ వర్షాలు, వరదలో సహాయక చర్యలకు ఇబ్బంది కలుగుతుందని అధికారులు చెప్తున్నారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన 'లంగర్' ఆకస్మిక వరదలకు గురైంది.

**కొనసాగుతున్న సహాయక చర్యలు..**

జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు, స్థానిక ఎమ్మెల్యే సునీల్ కుమార్ శర్మ ఈ ఘటనపై స్పందించారు. మృతదేహాల వెలికితీత కొనసాగుతుందని, లంగర్, సమీప ప్రాంతంలో 1000 నుంచి 1200 మంది ఉన్నట్లు చెప్తున్నారు. వారంతా వరదల్లో చిక్కుకున్నారని మృతదేహాలు వెలికి తీస్తున్నామని, 96 మందికి భారీగా గాయాలయ్యాయని, వీరిలో 36 మంది పరిస్థితి అత్యంత తీవ్రంగా ఉందన్నారు. జమ్మూ-కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడి పరిస్థితి గురించి వివరించామని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని మీడియాకు చెప్పారు.

**దేశంలో ఇతర ప్రదేశాలలో భారీ వరద..**

దేశంలో భారీ వర్షపాతం నమోదవుతోంది, ఉత్తరాఖండ్‌లో కొండ ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితం అవుతున్నాయి. కుంభవృష్టి, వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అంతకుముందు, ఉత్తరకాశిలో విధ్వంసం సృష్టించిన కొన్ని రోజుల కొండచరియలు విరిగిపడి చమోలి జిల్లాలోని నందప్రయాగ్‌లో రోడ్లు మూసుకుపోయాయి.

# అడ్డంగా బుక్ అయిన అంబటి.. టీడీపీ ఏం చేస్తుందో?



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ మంత్రి, వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అడ్డంగా బుక్ అయ్యారా? అధికార టీడీపీ కూటమి యాక్షన్ చూస్తుంటే ఆయనకు ఉచ్చు బిగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో అంబటి రాంబాబు తన అధికార ఎక్స్ ఖాతాలో పోస్టు చేసిన ఓ వీడియో తీవ్ర వివాదాస్పదం అవుతోంది. అధికార పార్టీ అంబటి పోస్టు చేసిన వీడియోను పట్టుకుని వైసీపీపై విమర్శల దాడి చేస్తోంది.పులివెందుల ఎన్నికల ఫలితాల్లో వైసీపీ డిపాజిట్ కూడా దక్కించుకోలేదు. అధికార టీడీపీ ఏకపక్షంగా విజయం సాధించింది. అయితే ఈ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని వైసీపీ ఆరోపిస్తోంది. దీనిపై కోర్టులో కూడా సవాల్ చేసింది. మాజీ సీఎం జగన్, కడప ఎంపీ అవినాశ్ రెడ్డి వంటివారు పులివెందులలో అసలు ఎన్నికే జరగలేదని చెబుతూ, టీడీపీ విజయాన్ని తక్కువ చేసే ప్రయత్నం చేశారన్న అభిప్రాయం వ్యక్తమైంది. అయితే ఎక్కడ పొరపాటు జరిగిందో కానీ, మాజీ మంత్రి అంబటి ఓ పాత వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేసి అడ్డంగా బుక్ అయ్యారు అంటున్నారు.ఈ జడ్పీటీసీ ఎన్నికల ఫలితం కోయ ప్రవీణ్ ఐపీఎస్ కు అంకితం అంటూ అంబటి తన ఎక్స్ ఖాతాలో ఓ వీడియో పోస్టు చేశారు. అందులో ఓ యువకుడు బ్యాలెట్ పత్రాలను పట్టుకుని రిగ్గింగ్ చేస్తున్నట్లు ఉంది. అయితే ఆ వీడియో పులివెందులది కాదని టీడీపీ చెబుతోంది. అసలు ఆ వీడియో ఏపీ ఎన్నికలకు సంబంధించినది కాదని బలమైన వాదన వినిపిస్తోంది. ఏపీలో జడ్పీటీసీ ఎన్నికలకు పింక్ కలర్ లో ఉండే బ్యాలెట్ పత్రాలు వాడతారని, కానీ అంబటి పోస్టు చేసిన వీడియోలు బ్యాలెట్ పత్రాలు పసుపు రంగులో ఉన్నాయని టీడీపీ వాదిస్తోంది. అంతేకాకుండా అంబటి పోస్టు చేసిన వీడియో పశ్చిమబెంగాల్ స్థానిక సంస్థలకు చెందినదిగా టీడీపీ ఫ్యాక్ట్ చెక్ టీమ్ నిర్ధారించింది.

మాజీ మంత్రి అంబటికి ఎక్కడ లభించిందో, పొరపాటు ఎక్కడ జరిగిందో కానీ ముందు వెనుక చూడకుండా వీడియోను పోస్టు చేశారా? అనే చర్చ జరుగుతోంది. అంతేకాకుండా ఏకంగా ఐపీఎస్ అధికారి, డీఐజీ కోయ ప్రవీణ్ ను విమర్శిస్తూ, ఆయనను ట్యాగ్ చేస్తూ వీడియోను పోస్టు చేయడాన్ని ప్రభుత్వం సీరియస్గా పరిగణిస్తోందని అంటున్నారు. దీనిపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయాలని టీడీపీ సమాయుత్తమవుతోందని అంటున్నారు.

# నేను.. నేను అనుకునే వారు కృష్ణాష్టమి రోజున.. ఈ స్టోరీ చదువుకోండి.. మీ జీవితమే మారిపోతుంది..!



**హైదరాబాద్ పెన్ పవర్:** నేను అనే పదాన్ని శ్రీకృష్ణుడు ఎలా వివరించాడు.. నన్ను.. తాను అంటే ఎవరు.. భయం.. క్రోధం అంటే ఏమిటి.. ఆత్మన్... అనే మాటకి అర్ధం ఏమిటి. .. నేను అంటే ఎవరు.. శ్రీకృష్ణుడు అర్జునుడికి ఉపదేశించిన విషయాన్ని కృష్ణాష్టమి రోజున చదివితే జీవితమే మారిపోతుందని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు. ఇప్పుడు ఆ స్టోరీ గురించి తెలుసుకుందాం.. .

నా... భావం పొందటానికి ... నన్ను... ఆశ్రయించి నన్ను గురించిన జ్ఞానాన్ని చింతన చేస్తూ, నా కోసం తపస్సు చేస్తే రాగం, భయం, క్రోధం వంటివి ... నేను... ప్రతికూలంగా ఉండే లక్షణాలు వాటంతట అవే పోతాయి. అప్పుడు ఆ సాధకుడు. లేక భక్తుడు ...నా... తో నిండి... నా యందే నిలిచి ఉంటాడు.కృష్ణుడు చెప్పిన ఈ మాట అర్థం కావాలంటే...నేను... అంటే ఏమిటో తెలియాలి. సంస్కృతంలో ఉన్న ...ఆత్మన్... అనే మాటకి సమానార్థకమైన తెలుగుపదం ... నన్ను... లేదా ...తాను.... ఆత్మన్ అంటే సర్వజీవులలో ప్రాణస్వరూపంగా ఉండే పరమాత్మ అంశ. పరమాత్మ ఒక పెద్ద వెలుగు ముద్ద అయితే, జీవాత్మలు దాని నుండి వెలువడిన చిన్న చిన్న వెలుగు రవ్వలు. ఇవి తిరిగి ఆ పెద్ద వెలుగులో లయం (కలిసి) పోతాయి. .. కాని నశించవు. ఎట్లాగంటే, నీళ్ళలో తేలుతున్న మంచుముక్క నీటి కంటే వేరుగా కనిపిస్తుంది. కానీ... కరిగి పోయాక నీళ్ళలో కలిసిపోతుంది.

కరిగి లయం కావాలంటే ... నేను... అంటే ఏమిటో తెలుసుకోవాలి. నిజానికి ప్రతి మనిషికి ఉన్న అసలు పేరు...నేను..... ఎవరు ఏ పేరుతో, ఏ చుట్టరికంతో పిలిచినా ప్రతివారు తమని తాము ...నేను...అనే చెప్పుకుంటారు. ఎందుకంటే ప్రతిజీవి పరమాత్మ ప్రతిరూపమే కదా! తెలియకుండానే, అప్రయత్నంగా ఆ జ్ఞానం మాటల్లో వ్యక్తమవుతుంటుంది. అంతర్గతంగా నిక్షిప్తమై ఉన్న ఈ జ్ఞానాన్ని గుర్తించటమే చేయవలసిన సాధన. భగవద్గీతలో ఎక్కడెక్కడ ...నేను... అని ఉన్నదో అక్కడక్కడ కృష్ణుడు అనే అర్థం తీసుకోకుండా చదువుతున్న లేదావింటున్న ప్రతివారు .. తను..అనే అర్థం చేసుకుంటే భగవద్గీత అసలు అర్థం ఆచరణయోగ్యంగా దర్శనమిస్తుంది. లేకపోతే చదవటమే కానీ, జీవితానికి అన్వయం చేసుకుని ప్రయోజనం పొందటం అనేది ఉండదు.

నేను....అనే భావం పొందటానికి ఆశ్రయించవలసింది ...నేను.... నే. ....నేను...కి సంబంధించిన జ్ఞానాన్ని పొంది. దానిని గురించే తపస్సు చేయాల్సి ఉంది. తపస్సు అంటే తీవ్రమైన తపన. అనుకున్నది పొందే వరకు విహ్వలతతో గిలగిలలాడి పోవటం ప్రయోగశాలల్లో అహోరాత్రులు నిద్రాహారాలు మరచిపోయి పరిశోధనల్లో మునిగి పోయిన శాస్త్రవేత్తల కృషి తపస్సే.ప్రపంచం, పరిసరాలు తెలియకుండా చదరంగం మొదలైన ఆటల్లో మునిగిపోయిన వారిదీ తపస్సే. అదే విధంగా ....నేను...గురించి తెలుసుకుని.. దానిని పొందాలని చేసే సాధనే తపస్సు. నేను గురించిన జ్ఞానమే ...ఆత్మజ్ఞానం...

ఈ జ్ఞానసముపార్జన తపస్సులాగా చేస్తుంటే రాగం, భయం, క్రోధం చల్లగా జారుకుంటాయి.రాగం అంటే వ్యక్తులు లేక పదార్థాల ప్రత్యేక స్వభావాలు, పేర్లు. ఆకారాల పట్ల కోరిక గాఢంగా ఉండటం. అకారణంగా విపరీతమైన ఇష్టం. దీనికి రెండో పార్శ్వం... ద్వేషం. ఈ రెండూ కూడా అడుగడుగున అడ్డు తగిలే ప్రతి బంధకాలు . మరొకటి భయం. కావలసినది దొరకదేమో...ఉన్నది పోతుందేమో అన్నభావనే భయానికి కారణం. అంటే.. కోరిక, లోభం అనేవే భయహేతువులు. భయం ఉన్నవారు ఏదీ చేయలేరు. ఈ చేతకానితనం వల్ల కోపం వస్తుంది. ఆ కోపం దీర్ఘకాలికంగా నిలిచి ఉంటే క్రోధంగా పరిణమిస్తుంది. కోపం రావటం మానవ సహజం. వెంటనే మరచి పోవటం ఉత్తముల లక్షణం. దానిని పెంచి పోషించినప్పుడు క్రోధం అవుతుంది. క్రోధం శారీరక, మానసిక ఆరోగ్యాలని హరిస్తుంది. దేని మీద దృష్టి కేంద్రీకరించటం కుదరదు.

రాగం, భయం, క్రోధం ఎట్లా పోతాయి? అందరిలో ఉన్న ...నేను... ని ఆశ్రయించటం. ..నా... లోనూ, ఇతరులోనూ ఉన్న ...నన్ను..(నేనుని) నిరంతరం స్మరిస్తూ ఉండటం వల్ల ...నా... యందు ఉండి, ....నా.... స్థితిలో స్థిరంగా ఉండటం జరుగుతుంది. అంటే స్వంత అభిప్రాయాలని, ఇతరులు గురించి తను ఏర్పరచుకున్న అభిప్రాయాలని అందరిలోనూ అంతర్యామిగా ఉన్న ....నేను....కి సమర్పించటమే.

అందరిలోను ఆత్మస్వరూపంగా ఉన్నది పరమాత్మయే అనే దృష్టితో చూడటం మొదలు పెట్టినప్పుడు ఎవరిపైనా రాగం లేదా ద్వేషం ఉండదు. భయపడటానికి క్రోధం పెంచుకోవటానికి పరాయి వారెవరు లేరు కదా! ఈ రకమైన భావన కలగటానికి తగిన సమర్థత, తపస్సు వల్ల మాత్రమే కలుగుతుంది. తపస్సు అంటే శరీరానికి, మనస్సుకి, మాటకి క్రమశిక్షణ నివ్వటం. ఈ మూడు విధాలైన తపస్సుల గురించి తరువాత వివరంగా చెప్పటం ఉంది. ఈ మూడు విధాలైన తపస్సుల వల్ల జ్ఞానం కలుగుతుంది. ఇక్కడ ...జ్ఞానం..అంటే బాహ్యమైన ఆకారాలు, పేర్లు మొదలైన వాటి మీద మనసు నిలవక లోపల ఉన్న అస్తిత్వంలో మనసు లీనమై ....నేను... గా ఉంటుంది. ఆ స్థితిలో చేసే పనుల వల్ల కర్మ బంధం లేక జీవితం పవిత్రంగా సాగుతుంది.


అందరిలో ఉన్న ...నేను... ని చూడటమంటే అందరూ ఒకే విధంగా చూడలేరు కదా. ఎవరు ఎట్లా చూస్తే అట్లా వారికి ..నేను... ప్రసన్నమవుతానని కృష్ణుడు. అర్జునుడితో చెప్పాడు. ఎవరిని ఎట్లా భావించినా, వారు అవతలి వారిలో ఉన్న...నన్నే... భావిస్తున్నారు, కనుక నా మార్గంలోనే సాగుతున్నట్టే....నన్ను... ఉపాసించేదారులు ఎన్నో ఉన్నాయి. కొంతమంది తమ పనులు సిద్ధించాలని వేరు వేరు దేవతలని ఉపాసిస్తూ ఉంటారు. వాళ్ళు కూడా ఆయా దేవతల రూపాల్లో ...నన్నే... ఉపాసిస్తున్నారు.సృష్టిలో సమస్తమైన జీవుల్లో జీవాత్మ రూపంగా ఉన్న పరమాత్మని గుర్తించమని శిష్యుడైన అర్జునుడికి ఉపదేశించాడు జగద్గురువు. ఇదే నిజమైన వైష్ణవం. అంటే అణువణువునా సర్వవ్యాపి అయిన విష్ణువుని దర్శించి లయం కావటమని అర్జునుడికి శ్రీకృష్ణుడు ఉపదేశించాడాదని పురాణాల ద్వారా తెలుస్తుంది.

# ఫ్యాక్ట్ చెక్: వరద ముంపులో అమరావతి?



**హైదరాబాద్ పెన్ పవర్:** సోషల్ మీడియాలో ఏది నిజమో.. ఏది అబద్ధమో గుర్తించడం కష్టమవుతోంది. ప్రధానంగా రాజకీయ ప్రాముఖ్యత ఉన్న అంశాలను ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాల్సివస్తోంది. కొన్నిసార్లు నిజాలు నిర్ధారించుకున్నా, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. ఇక అసలు విషయానికి వస్తే ఏపీలో రాజకీయ ఆధిపత్యం కోసం టీడీపీ, వైసీపీ మధ్య నువ్వా-నేనా అన్నట్లు పోరాటం జరుగుతుంది. ఇందులో సోషల్ మీడియా పాత్ర అత్యధికం. నిత్యం తమ రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేలా ఉభయ పార్టీలు సోషల్ మీడియాలో పోటాపోటీ పోస్టులు పెడుతుంటాయి. ఈ క్రమంలో రెండు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలపై మరోసారి ఫేక్ ప్రచారం జరుగుతోందని టీడీపీ సోషల్ మీడియా ఆరోపిస్తోంది.ఏపీలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం, గురువారం కురిసిన వర్షాలతో పలు చోట్ల వరద పోటెత్తింది. ఇక రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంలో కూడా భారీ వర్షం కురిసింది. రాజధాని ప్రాంతంలోని కొండవీడు వాగు పొంగి ప్రవహించింది. ఇక పక్కనే ఉన్న విజయవాడలో కూడా బుడమేరు, కృష్ణ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గత ఏడాది బుడమేరు వరదలతో విజయవాడ అతలాకుతలమైంది. ఈ సారి బుడమేర ముంపు లేకపోయినా, కృష్ణ ప్రమాదకరంగా ప్రవహిస్తున్నా ప్రజా జీవితానికి పెద్దగా ఇబ్బంది ఎదురుకాలేదని చెబుతున్నారు.అయితే సోషల్ మీడియాలో మాత్రం దీనికి పూర్తి విరుద్ధమైన ప్రచారం జరుగుతోందని టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు రాజధానిపై అపోహలు సృష్టించేందుకు భారీ వర్షాలకు అమరావతి ముంపునకు గురైందని ప్రచారం చేస్తున్నారు. రాజధాని ప్రాంతం మొత్తం నీటితో నిండిపోయిందని పెద్ద ఎత్తున వీడియోలను వైరల్ చేస్తున్నారు. అయితే పులివెందుల ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో అధికార పార్టీ చాలా సమయం వైసీపీ ప్రచారాన్ని గమనించలేదు. అమరావతి ముంపు అన్న వీడియోలు వైరల్ కావడంతో శుక్రవారం మధ్యాహ్నం ప్రభుత్వం స్పందించింది. ఆ వీడియోలను ఫ్యాక్ట్ చెక్ చేసింది.అమరావతి ముంపు అంటూ వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న ప్రచారం ఫేక్ అంటూ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ టీమ్ తేల్చింది. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు ప్రచారం చేస్తున్న వీడియోలు పల్నాడు జిల్లాపెదకూరపాడు నియోజకవర్గం కంభంపాడు గ్రామంలోని వాగు దృశ్యాలుగా నిర్ధారించింది. కంభంపాడులో వాగు పొంగి చప్టా పైనుంచి పారితే, ఆ దృశ్యాలను అమరావతి ప్రాంతానికి అంటూ తప్పు దోవ పట్టిస్తున్నట్లు ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ టీం ఎక్స్ లో వెల్లడించారు. కంభంపాడు గ్రామం అమరావతి రాజధానికి 120 కిలోమీటర్ల దూరంలోని ఉంటుందని వివరించింది. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకు తప్పుడు ప్రచారం చేసే చట్టపరమైన చర్యలు తప్పవు అంటూ హెచ్చరించింది.

# 2030 నాటికి చందమామపై అణు విద్యుత్ ప్లాంట్..! పనులు ప్రారంభమయ్యాయా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** చంద్రుడిపై మానవ నివాసాలు ఏర్పడే సమయం దగ్గర పడుతున్న వేళ, నిరంతర విద్యుత్ సరఫరా కీలక సవాలుగా మారింది. ఈ అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా మరో ఐదేళ్లలో చంద్రుడిపై అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించింది. సౌర విద్యుత్ ద్వారా నిరంతర అవసరాలను తీర్చడం చంద్రునిపై సాధ్యం కాదు. కారణం %-% అక్కడ 14 రోజులు సూర్యకాంతి ఉన్నా, తరువాతి 14 రోజులు చీకటిలోనే గడవాల్సి వస్తుంది. ఈ దీర్ఘ చీకటి రోజుల్లో విద్యుత్ అవసరాలను భర్తీ చేయగల ఏకైక ప్రత్యామ్నాయం అణు విద్యుత్ మాత్రమే. అందుకే నాసా, కేంద్రక విచ్ఛిత్తి ద సూత్రంతో పనిచేసే ప్లాంట్ ప్రణాళికను రూపొందించింది.

**చైనా, రష్యా కూడా రంగంలోకి**

చంద్రుడిపై మానవ మిషన్లకు ఆధారంగా ఉండే ఈ ప్రాజెక్టులో నాసాకు పోటీగా చైనా, రష్యాలు కూడా తమ సొంత అణు విద్యుత్ కేంద్రాలను వచ్చే దశాబ్దంలో నిర్మించాలన్న లక్ష్యాన్ని ప్రకటించాయి. నాసా తొలుత 100 కిలోవాట్ల సామర్థ్యంతో ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. భూమిపై ఈ స్థాయి విద్యుత్‌తో సుమారు 80 ఇళ్ల అవసరాలు తీరుతాయి. తర్వాత దశలవారీగా సామర్థ్యాన్ని పెంచే యోచన ఉంది.

**సాంకేతిక సవాళ్లు**

ప్లాంట్ పరికరాలన్నీ రాకెట్లలో మోయగలంత తేలికగా ఉండాలి.

భారీ బరువులు మోయగల అంతరిక్ష నౌకలను డిజైన్ చేసి, సురక్షితంగా ల్యాండింగ్ చేయాల్సి ఉంటుంది.

చంద్రుడిపై శ్రామికులు లేనందున, వ్యోమగాములే ఇంజినీర్లుగా మారి ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలి.

అధిక వేడిని తగ్గించేందుకు ప్రత్యేక కూలింగ్ సిస్టమ్ అవసరం, అది భూమి నుంచే నియంత్రించాలి.

రేడియోధార్మిక వ్యర్థాల నిర్వహణ, ఆకస్మిక రిపేర్లు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

**విజయం సాధిస్తే..**

ఈ అణు విద్యుత్ ప్లాంట్ విజయవంతమైతే, చంద్రుడిపై మానవ నివాసాలు నిరంతర విద్యుత్‌తో హాయిగా కొనసాగవచ్చు. వ్యయప్రయాసలతో కూడిన ఈ ప్రాజెక్ట్ అంతరిక్ష పరిశోధనలో కొత్త మైలురాయిగా నిలుస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

## షేక్ హ్యాండ్‌తో డిస్టర్బ్ చేయాలని చూస్తే.. మా ప్రతాపం ఏంటో చూపించాం..

# ఇంగ్లాండ్ చీప్ ట్రిక్స్‌పై వాషింగ్టన్ సుందర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా-ఇంగ్లాండ్ మధ్య జరిగిన టెస్టు సీరీస్ పై చర్చ ఇంకా కొనసాగుతూనే ఉంది. హోరాహోరీగా.. రసవత్తరంగా సాగిన సీరీస్ లో నువ్వా నేనా అన్నట్లు పోరాడాయి రెండు జట్లు. భారత్ ను చాలా తక్కువ అంచనా వేసిన ఇంగ్లాండ్.. అంచనాలకు మించిన ఆట చూసి షాక్ కు గురైంది. తేలికగా ఓడించి సీరీస్ సొంతం చేసుకుంటామనే అతి విశ్వాసంపై గట్టి దెబ్బ కొట్టారు ఇండియా ప్లేయర్లు. గెలుస్తామని కలలు కంటున్న సీరీస్ డ్రా అయ్యే సరికి చతికిలపడిపోయారు. అయితే గెలిచేందుకు ఇంగ్లాండ్ ప్లేయర్లు చేసిన చీప్ ట్రిక్స్ పై ఆల్ రౌండర్ వాషింగ్ టన్ సుందర్ చేసిన ఇంట్రెస్టింగ్ కామెంట్స్ వైరల్ గా మారాయి. ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ భలే రసవత్తరంగా సాగింది. ఒక మ్యాచ్ గెలిచి ఊపు మీదున్న ఇంగ్లాండ్ కు రెండో మ్యాచ్ లో ఓటమి రుచి చూపించింది ఇండియా. వెంటనే మూడో మ్యాచ్ లో చిత్తు చేసి ఇక సీరీస్ సొంతం చేసుకోవచ్చు అనుకున్న ఇంగ్లండ్ కు.. డ్రా చేసి షాకిచ్చారు ప్లేయర్లు. అయినా గెలుపు మాదే అన్న ధీమాతో ఉన్న ఇంగ్లాండ్ ను చివరి టెస్టులో ఊహించని విధంగా దెబ్బకొట్టి సీరీస్ నే డ్రాగా మలిచింది గిల్ సేన. ఇంతలా పోటా పోటీగా సాగిన సీరీస్ లో ఇంగ్లాండ్ ప్లేయర్లు ఎలాగైనా గెలవాలనే విశ్వప్రయత్నంలో ఏదో ఒక రకంగా డిస్టర్బ్ చేయాలని చూశారు. నాలుగో టెస్టులో సున్నాకే రెండు వికెట్లు పడటంతో టెస్టు మాదే అనుకున్నారు ఇంగ్లండ్ ప్లేయర్లు. కానీ రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అత్యద్భుతమైన ప్రతిభతో ఇంగ్లండ్ ఆశలపై నీళ్లు చల్లారు. ఆటలో నాలుగో రోజు గిల్ (103), రాహుల్ (90) భారీ భాగస్వామ్యం నెలకొల్పగా.. వీరిద్దరూ ఔటైనా జడేజా (107), సుందర్ (101) ఇంగ్లాండ్ బౌలర్లకు కొరకరాని కొయ్యగా మారి మ్యాచ్ ను డ్రా గా ముగించిన విషయం తెలిసిందే. అయితే వీళ్లను ఈజీగా పడగొట్టగలం అనుకున్న ఇంగ్లాండ్.. ఎంత ప్రయత్నించినా ఔట్ కాకపోవడం.. సెంచరీలకు చేరువై ఇక డ్రా తప్పదని అవతలి వాళ్లకు తెలిసొచ్చేలా చేయడంతో పూర్తిగా ఢీలా పడిపోయార ప్రత్యర్థి జట్టు ప్లేయర్లు. మాంచెస్టర్ టెస్టు ఇక డ్రా తప్పదు అని భావించిన స్టోక్స్.. డ్రా కోసం షేక్ హ్యాండ్ ఇవ్వాలని చూడటం చర్చనీయాంశంగా మారింది. డ్రా చేసుకుందాం అని చెప్పినా మనోళ్లు తగ్గకపోవడంతో ఇంగ్లండ్ ప్లేయర్ బెన్ స్టోక్స్ ఫ్రస్టేషన్ కు గురయ్యాడు. ఎలాగో డ్రా తప్పదు.. ఐదో టెస్టు కోసం బౌలర్లకు రెస్టు ఇద్దామని భావించాడు స్టోక్స్. కానీ జడేజా, సుందర్ అందుకు నిరాకరించడంతో అసహనానికి గురయ్యాడు. షేక్ హ్యాండ్స్ పేరున అటెన్షన్ డైవర్ట్ చేయాలని చూసినట్లు సుందర్ చెప్పాడు. సెంచరీల వైపు దూసుకెళ్తున్న తమ కాన్సంట్రేషన్ దెబ్బ కొట్టాలని చూసినట్లు చెప్పాడు సుందర్. టైమ్ వేస్ట్ టాక్టిక్స్ ప్లే చేసినట్లు దీనిపై విమర్శలు కూడా

వెల్లువెత్తాయి. వాళ్లు మా అటెన్షన్ డైవర్ట్ చేయాలని.. డిస్టర్బ్ చేయాలని చూసి.. చివరికి మా ప్రతాపం చూశారు.. అంటూ మ్యాచ్ కు సంబంధించిన మెమరీస్ ను చెప్పుకొచ్చాడు. అయితే వాళ్లు డ్రా కోసం అడిగినప్పుడు రికార్డు కోసం ప్రయత్నించారుగా అనే ప్రశ్నకు.. అది ఏ గేమ్ లోనైనా ఉంటుందని చెప్పాడు. ఓన్లీ క్రికెట్లోనే కాదు.. ఎక్కడైనా సహజం. ముఖ్యంగా క్రికెట్లో ఎవరైనా ఛాలెంజ్ చేస్తే దానికి గట్టిగా బదులివ్వడం చూస్తుంటామని అన్నాడు. ముందునుంచి తమను చాలా తక్కువ అంచనా వేసి.. ఛాలెంజ్ చేశారని చెప్పాడు. వాళ్ల ఛాలెంజ్ కు రిప్లై గా సెంచరీలు చేసి చూపించామని అన్నాడు. ఒకరకంగా వాళ్ల ఛాలెంజ్ వల్లనే తాము విరుచుకుపడినట్లు చెప్పాడు. బెన్ స్టోక్స్ అతి విశ్వాసం వల్లనే నాలుగో టెస్టు ఇంగ్లడ్ కోల్పోయిందని చెప్పాడు. కొన్ని సార్లు కొందరు చేసే పనితో మనలోని ప్రతిభ తన్నుకుంటూ బయటకు వస్తుందని చెప్పాడు. డిస్టర్బ్ చేయాలని చూస్తే.. వాళ్లనే డిస్టర్బ్ చేసి వచ్చామని.. ఇంగ్లండ్ టూర్ మెమరీస్ పంచుకున్నాడు సుందర్.

# క్రికెట్ ప్రపంచంలో నయా సంచలనం..

## బ్యాటర్ల పాలిట సింహస్వప్నంలా మారిన జేడన్ సీల్స్




**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్‌తో జరిగిన మూడో వన్డేలో వెస్టిండీస్ ఘన విజయం సాధించింది. బ్యాటింగ్‌లో షాయ్ హెూప్, బౌలింగ్‌లో జేడెన్ సీల్స్ రాణించడంతో 202 రన్స్ భారీ తేడాతో పాకిస్తాన్‌ను చిత్తు చేసింది కరేబియన్ జట్టు. ముఖ్యంగా జేడెన్ సీల్స్ సీల్స్ 6 వికెట్లతో పాకిస్థాన్ పతనాన్ని శాసించాడు. జేడెన్ సీల్స్ నిప్పులు చెరిగే బంతులకు బెంబెలెత్తిపోయారు పాక్ బ్యాటర్లు. జేడెన్ సీల్స్ చెలరేగడంతో మూడు వన్డేల సిరీస్?ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది కరేబియన్ టీమ్. తద్వారా 1991 తర్వాత పాక్‌పై వన్డే సిరీస్ గెలిచి చరిత్ర సృష్టించింది. ఈ సిరీస్ ఆసాంతం అద్భుతంగా రాణించిన జేడెన్ సీల్స్ (10 వికెట్లు) మ్యాన్ ఆఫ్ ది సిరీస్?గా ఎంపికయ్యాడు. దీంతో ప్రపంచ క్రికెట్లో జేడెన్ సీల్స్ పేరు ఒక్కసారిగా మోరుమోగిపోతుంది. దీంతో క్రికెట్ ప్రియులు ఎవరీ పేస్ గుర్రం అని అతడి గురించి వెతకడం ప్రారంభించారు. 23 ఏళ్ల ట్రినిడాడియన్ బౌలర్ జేడన్ సీల్స్ 2021లో అంతర్జాతీయ క్రికెట్లోకి ఎంట్రీ ఇచ్చాడు. అరంగ్రేటం చేసి దాదాపు నాలుగేండ్లు అవుతోన్న జేడన్ సీల్స్ మాత్రం ఈ ఏడాదే వెలుగులోకి వచ్చాడు. ఈ ఏడాది ఫార్మాట్?తో సంబంధం లేకుండా చెలరేగిపోయాడు. టీ20, వన్డే, టెస్ట్ ఏదైనా సరే.. ప్రత్యర్థి బ్యాటర్లకు చుక్కలు చూపిస్తూ వికెట్లు తీయడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ విండీస్ నయా ఫాస్ట్ బౌలింగ్ సంచలనం 2025లో ఇప్పటి వరకు 8 వన్డేల్లో 18 వికెట్లు.. 21 టెస్ట్‌ల్లో 88 వికెట్లు తీశాడు.

✓బంగ్లాదేశ్?తో జరిగిన టెస్ట్ సిరీస్?లో టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు ఈ పేస్ గుర్రం. ఒక మ్యాచులో 15.5 ఓవర్లలో 10 మెయిడిన్లు వేసి కేవలం?5 రన్స్ మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీసి బ్యాటర్లకు పీడకలాగా మారాడు. ఈ అసాధారణ రికార్డ్ గురించి చర్చ ముగియకముందే.. ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లోనూ ఇదే సంచలన ప్రదర్శన రిపీట్ చేశాడు. ప్రపంచంలోనే అత్యంత బలమైన బ్యాటింగ్ లైనప్ గల ఆసీస్‌పై 3 మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీసి క్రికెట్ ప్రియులను ఔరా అనిపించాడు. ఇదిలా ఉండగానే తాజాగా పాకిస్థాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌లోనూ జేడెన్ సీల్స్ బ్యాటర్లను గడగడలాడించాడు. మూడు మ్యాచుల వన్డే సిరీస్?లో 10 వికెట్లు తీసి సిరీస్ లీడింగ్ వికెట్ టేకార్ గా మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నాడు. ముఖ్యంగా పాకిస్థాన్?తో జరిగిన మూడో వన్డేలో జేడన్ సీల్స్ బౌలింగ్ వేరే లెవల్. సీల్స్ చేతి నుంచి మిస్సైల్‌లా దూసుకొచ్చే బంతులకు పాక్ బ్యాటర్లు వద్ద సమాధానమే లేకుండా పోయింది. బంతి టచ్ చేయాలంటేనే వణికిపోయారు పాక్ బ్యాటర్లు. ఈ మ్యాచులో 7.2 ఓవర్లు వేసిన సీల్స్ కేవలం 18 పరుగులు మాత్రమే ఇచ్చి ఏకంగా 6 వికెట్లు తీసి పాకిస్తాన్‌ను కుప్పకూల్చాడు. 295 పరుగుల చేధనలో సీల్స్ దెబ్బకు 92 పరుగులకే చాపచుట్టేసింది పాక్. ఈ నేపథ్యంలో త్వరలోనే భారత్?లో పర్యటించనుంది విండీస్ జట్టు. దీంతో టీమిండియా ఫోకస్ అంతా జేడన్ సీల్స్?పై పడింది. బ్యాటర్ల పాలిట సింహాస్వప్నంలా మారిన విండీస్ నయా సంచలనంతో టీమిండియాకు సవాల్ తప్పదు. దీంతో అగ్రశేణి జట్లను గడగడలాడిస్తున్న సీల్స్.. భారత్?కు కొరకరాని కొయ్యగా మారుతాడా..? లేక వరల్డ్ క్లాస్ టీమిండియా బ్యాటర్ల ముందు తేలిపోతాడా అనేది చూడాలి. ఇదే కాకుండా ప్రపంచ క్రికెట్లో సంచలనంగా మారిన జేడన్ సీల్స్.. ఈ ఏడాది చివర్లో జరగనున్న ఐపీఎల్ 2026 మినీ వేలంలో కూడా కోట్లు పలికే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆక్షన్లో సీల్స్ హాట్ కేకులా అమ్ముడుపోవచ్చని.. అతడి కోసం ఫ్రాంచైజ్?లు పోటీ పడొచ్చంటున్నారు.



సాక్షి మాలిక్ యొక్క యూరోపియన్ ఎస్కేప్

# టైగర్ వర్సెస్ రణబీర్: ఫ్యాన్ వార్ పీక్స్



తెలుగు నుంచి తేజ సజ్జా %-%మిరాయ్%-%, హిందీ నుంచి వివేక్ అగ్నిహెూత్రి %-%ది బెంగాల్ ఫైల్స్%-% చిత్రాలు విడుదలవుతుండగా, అదే సీజన్ లో టైగర్ ష్రాఫ్ నటించిన %-%భాఘి 4%-% విడుదలకు సిద్ధమవుతోంది. యాక్షన్ థ్రిల్లర్ కేటగిరీలో వస్తున్న ఈ సినిమా టీజర్ ఇటీవలే విడుదలై అందరినీ షాక్ కి గురి చేసింది. ఈ సినిమాలో హద్దుమీరిన రక్తపాతం, హింసను ప్రజల తట్టుకోలేకపోయారు. యానిమల్ లో ప్రదర్శించిన హింసను మించి పది రెట్లు టైగర్ ష్రాఫ్ సినిమాలో హింస కనిపించిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎటు చూసినా రక్తం ఏరులై పారినట్టు చూపించారు. క్రూరత్వం, రక్తపాతం, హింస ఎంతగా పెరిగితే అంత పెద్ద హిట్టు కొడతామనే భ్రమ ఇటీవల మేకర్స్ లో కనిపిస్తోంది. కన్నడ దర్శకుడు నమ్మ హర్ష కూడా ఇందుకు అతీతుడు కాదు. అతడు భాఘి 4 చిత్రాన్ని విపరీతమైన హింస, రక్తపాతం నేపథ్యంలో భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తీర్చిదిద్దాడు. టీజర్ పై విమర్శలు వెల్లువెత్తాయి. అతడు సినిమా మొత్తం ఇలాంటి హింసాత్మక సన్నివేశాలతో చూపిస్తే, దానిని ఫ్యామిలీ ఆడియెన్ చూడటం చాలా కష్టం. అందుకే సెన్సార్ క్లీన్ గా ఏ సర్టిఫికెట్ ని జారీ చేసింది. అయితే కేవలం ఏ సర్టిఫికెట్ జారీ చేయడం మాత్రమే కాదు, ఈ సినిమా నుంచి అదుపు తప్పిన హింసను తగ్గించకపోతే అది థియేటర్లలో రోతగా ఉంటుందని కూడా విశ్లేషిస్తున్నారు.సోషల్ మీడియాల్లో ప్రస్తుతం భాఘి 4 వర్సెస్ యానిమల్ ఫ్యాన్ వార్ ముదిరి పాకాన పడింది. భాఘి 4లో ప్రతి యాక్షన్ సన్నివేశాన్ని

- యానమిల్ - నుంచి కాపీ కొట్టారని, తీవ్రమైన రక్తపాతం హింసకు సంబంధించిన సన్నివేశాలను ఆ సినిమా నుంచి కాపీ చేసారని రణబీర్ అభిమానులు విమర్శిస్తున్నారు. అయితే యానిమల్ చిత్రంలో చాలా సన్నివేశాల్ని ఇతర సినిమాల నుంచి కాపీ కొట్టారని టైగర్ ష్రాఫ్ అభిమానులు ప్రతిదాడి చేస్తున్నారు. అయితే ఇరు వర్గాల ఫ్యాన్స్ తమ సినిమాలను సమర్థించుకుంటున్నారు. అయితే యానిమల్ చిత్రంలో బలమైన సన్నివేశాలకు అనుగుణంగా మాత్రమే యాక్షన్ ఎపిసోడ్లను పండించడంలో సందీప్ వంగా మాస్టర్ క్రాఫ్ట్ ను అందరూ ప్రశంసించారు. - మార్కో - అనే కన్నడ చిత్రంలోను కథానాయకుడి హింస శ్రుతిమించింది. కానీ లాజిక్ కి అందని ట్విస్టులతో సినిమా రక్తి కట్టించింది.



నికితా దత్తా తన లేటెస్ట్ రెడ్ గౌన్‌తో క్లాసిక్ స్టైల్‌ని ఛేదించింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com